# నేటి సాయంత్రం లోగా సర్వే పూర్తికావాలి



16లో.. కలెక్టర్ సత్యశారదదేవి




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 2, జనవరి 2025 16 పేజీలు


# ఇందిరమ్మ సర్వేకు ఇంటి పన్నుల.. లింకు



2 లో..

**బకాయిలు చెల్లిస్తేనే ఫోటోలు దించుతాం**

**జబర్దస్త్‌గా బిల్లుల వసూళ్ళు**

**ఉసూరుమంటున్న బాధిత ప్రజానీకం**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు బకాయి బిల్లుల ఇంటిపన్నుల లింక్ పెడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు గుడిసెలేని గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు నిలువ నీడ లేని నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల స్కీమ్‌ల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పెద్దపీట వేస్తుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి బకాయి ఇంటి నల్లపనుల రాబట్టుకోవడానికి ఇందిరమ్మ సర్వేను అడ్డం పెట్టుకుని క్షేత్రస్థాయిలోని అధికారులు జబర్దస్త్‌గా ముక్కుపిండి బకాయిలను వసూలు చేస్తుండడంతో బాధిత ప్రజానీకం ఉసూరుమంటున్నారు. ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గ్రామాల్లో సర్వే చేపడుతున్నప్పటికి కొంతమంది అధికారులు క్షేత్రస్థాయిలో భిన్నమైన వాదనను తెరపైకి తీసుకువస్తున్నారు.

గ్రామాల్లో పేరుకుపోయిన నల్లా, ఇంటి బకాయిలను వసూలు చేసుకోవడానికి ఇవే చక్కటి అవకాశమని భావించిన గ్రామపంచాయతీలో పనిచేసే అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందిచే బకాయి బిల్లులు చెల్లిస్తేనే ఇందిరమ్మ సర్వే చేయడంతో పాటు ఇండ్లు మంజూరు చేసేలా ఫోటోలు దించుతామని గ్రామపంచాయతీ సిబ్బందిని పురమాయిస్తుండడంతో చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలుగొల్లుమంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు పేదల దరికి చేరేటప్పుడే బకాయిలను లింక్ పెడుతుండడంతో పల్లె ప్రజానీకం పెదవి విరుస్తున్నారు.ఇప్పటికే చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు ఇండ్లు మంజూరు అవుతుందని గంపెడాశలతో పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళి జీవన పోరాటం సాగిస్తున్న లబ్ధిదారులు ఇందిరమ్మ పథకంలో పక్కా ఇండ్లు నిర్మించుకోవాలని గంపెడాశలతో గ్రామాలకు చేరుకుని..

# ఇనుగుర్తిని రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తా



రాజ్యసభ ఎంపి రవిచంద్ర

16లో

ఇనుగుర్తి,ప్రభాతవార్త: మండల కేంద్రంలో రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర తనకు చిన్నతనంలో విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలను సందర్శించి పరిశీలించి, గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇ క్కడే పుట్టి ఈ గ్రామంలో చదువుకున్న పాఠశాలను చూడటానికి వచ్చానని తెలంగాణలో రోల్‌మోడల్‌గా సిరిసిల్ల,నిజమాబాద్‌లో గణేష్ గుప్తా అభివృద్ధి చేసిన విదంగా మొత్తం నూతన భవనాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని..





**మహిళలే లక్ష్యంగా చెలరేగిపోతున్న మినీ ఫైనాన్స్‌లు**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొనసాగిన మైక్రో ఫైనాన్సులు**

**ఆంధ్ర కేంద్రంగా జిల్లాలో మైక్రో ఫైనాన్స్ వ్యాపార కేంద్రాలు**

# భూపాలపల్లిలో జోరుగా మైక్రో ఫైనాన్స్ దందాలు

భూపాలపల్లి రూరల్,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల మహిళలను గ్రూపులుగా చేసుకొని మైక్రో ఫైనాన్స్ దందాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణలో విచ్చలవిడిగా మైక్రో ఫైనాన్స్ దందాలు కొనసాగడంతో అప్పటి ప్రభుత్వాలు మైక్రో...



16 లో..

## నయా సాల్.. జోష్ ఫుల్..

**!కళకళలాడిన బేకరీ, స్వీట్‌హౌజ్‌లు కుటుంబ సమేతంగా వేడుకలుఅర్ధరాత్రి నుంచే ముగ్గుల్లో మునిగిన యువతులు, మహిళలుసోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల వెల్లుఅంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురాలు**

( పరకాల ప్రభాత వార్త )

ఆంగ్ల నూతన సంవత్సరానికి కోటి ఆశలతో పరకాల డివిజన్ ప్రజలు స్వాగతం పలికారు. విభిన్న అనుభూతులతో ముగిసిపోయిన 2024 పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షిస్తూ "2025ని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం సాయంత్రం నుండి మొదలుకుని అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా డివిజన్ అంతటా ఎటుచూసినా న్యూ ఇయర్ సంబరాలు కొనసాగాయి. వణికిస్తున్న చలిని సైతం లెక్క చేయకుండా నూతన సంవత్సర వేడుకలతో సందడి చేశారు.పరకాల పట్టణంలో యువత హడావుడికి అంతే లేకుండాపోయింది. కొత్త సంవత్సరం వేడుకలకు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు సరిగ్గా రాత్రి 12గంటలు కాగానే రోడ్లపైకి చేరుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎక్కడికక్కడ బాణాసంచా పేలుళ్లతో వీధులన్నీ దద్దరిల్లాయి. యువకులు బృందాలుగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ సందడి చేశారు. ఈ క్రమంలో కొంతమంది విచ్చలవిడిగా మద్యం సేవించి, ఆ మత్తులోనే వాహనాలు నడిపారు.హోస్టళ్ల, ఇతర విద్యా సంస్థల్లోనూ నూతన సంవత్సర వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. యువతీ, యువకులు ఎవరికి వారు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులను ఆహ్వానించి బృందాలుగా ఏర్పడి ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో మునిగితేలారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకుని సినీ గేయాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ న్యూ ఇయర్ వేడుకను ఆస్వాదించారు. పట్టణంలో హోటళ్లు కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశాయి. తమతమ హోటళ్ల ముందు రంగురంగుల విద్యుద్దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించి యువతను ఆకర్షించారు. మరికొంత మంది 2024వ సంవత్సరానికి నాంది పలుకుతూ పెద్దఎత్తున బాణాసంచా పేలుస్తూ సంబరాలకు ఊపు తెచ్చారు. హోటళ్లు, స్వీట్‌షాపులు, బేకరీలు వినియోగదారులతో కిటకిటలాడాయి. అనేక మంది కేకులు, మిఠాయిలు కొని కుటుంబ సభ్యులు, బంధువుల సందడి నడుమ వేడుక నిర్వహించుకున్నారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయ ప్రముఖులు, పలువురు వ్యాపార వర్గాల వారు ముఖ్య కూడళ్లలో బ్యానర్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే కొత్త సంవత్సరం ప్రారంభం రోజున మంచి పనులను తలపెడితే, ఏడాది కాలమంతా మంచే జరుగుతుందనే నమ్మకంతో పలువురు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మరికొంత మంది ప్రతీఏటా వస్తున్న ఆనవాయితీని పాటిస్తూ, తమ స్నేహితులు, శ్రేయోభిలాషులతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వెళ్లారు. పట్టణంలోని దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరం వేడుక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు రాత్రంతా పెట్రోలింగ్ నిర్వహిస్తూ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు

## ఇందిరమ్మ సర్వేకు ఇంటి పన్నుల లింకు

(మొదటి పేజీ తరువాయి..)

సర్వే చేయించుకోవడానికి ఆసక్తి కనపరుస్తున్నా బకాయి ఇంటి, నల్లా బకాయిలు లింకు పెడుతుండడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ధరఖాస్తులు ఒకచోట, జాబితాలు మరొక చోట ఉండడంతో కన్నీళ్ళ పర్యంతం నడుమ కొట్టుమిట్టాడుతున్న లబ్ధిదారులకు చేయూత అందించాల్సిన అధికారులే ఇందిరమ్మ సర్వేలో ఇంటి పన్నుల బకాయిలు లింక్ పెడుతున్నా నోరు మెదపకపోతున్న తీరుపట్ల పల్లె ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇంటికి సర్వేకు బకాయి బిల్లులను ముడి పెట్టకుండా ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు ఇతర గ్రామాల్లో చోటుచేసుకునే అంశాలను సరిచేసి గూడులేని లబ్ధిదారులకు ఏ మేరకు చేయూత అందిస్తారో వేచిచూడాల్సిందే.

## మృతుడి కుటుంబానికి సాయం



గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన నిరుపేద భూక్య యశోద అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ సపావట్ రాజు ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈసందర్భంగా బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లింగాల శ్రీరాములు, వెంకన్న, వెంకటేష్, దేవ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

.శాయంపేట, జనవరి 1, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బాల్నె తిలక్ బాబు సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ జర్నలిస్టు బాల్నె తిలక్ బాబు మృతి మండల ప్రజలకు తీరని లోటని,గత 15 ఏండ్లుగా తనకు సుపరిచితుడని అన్నారు. జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని దిగ్భ్రాంతి చెందారు. జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



శాయంపేట మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి,చింతం రవి,నిమ్మల రమేష్ ,మార్కండేయ, రవిపాల్, మారెపల్లి కట్టయ్య, లక్ష్మీనారాయణ,రాము, కొమ్ముల పరమేశ్వర్ పాల్గొన్నారు.

## పోస్టాఫీసులో ఆధార్ సేవలు

కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త

కేసముద్రం పోస్టాఫీసులో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించినట్లు సబ్‌డివిజనల్ పోస్టల్ అధికారి సుచిందర్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన స్థానిక పోస్టాఫీస్‌లో విలేకరులతో మాట్లాడారు. మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాఫీస్ పని వేళల్లో ఈ ఆధార్ నమోదు సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. తపాలాశాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు ఎన్నో సేవలను అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎస్‌పిఎం ప్రభాకర్‌తో పాటు బాబు, సాలయ్య, ఆపరేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

## పోలీసులు రాత్రంతా పెట్రోలింగ్ నిర్వహిస్తూ గట్టి బందోబసు

_.శాయంపేట, జనవరి 1,ప్రభాతవార్త:

శాయంపేట మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు, మండల ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా నిర్వహించుకున్నారు.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని మండల ప్రజలు స్వాగతం పలికారు. విభిన్న అనుభూతులతో ముగిసిపోయిన " 2024 " పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షిస్తూ " 2025 "ను సాదరంగా ఆహ్వానించారు. కొత్త సంవత్సరం వేడుక



సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో పోలీసులు రాత్రంతా పెట్రోలింగ్ నిర్వహిస్తూ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## భారతదేశ మాజీ ప్రధాని దివంగత డా"మన్మోహన్ సింగ్ సంతాపం

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 1

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలైన గౌరవ శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ గౌరవ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు.ఒక ఆర్థిక వేత్తగా ఒక అధ్యాపకుడిగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, రాజ్యసభ సభ్యుడిగా ప్రతిపక్ష నాయకుడిగా సంస్కరణలు కు ఆద్యుడుగా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు మన్మోహన్ సింగ్ గారు.మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావులు మన్మోహన్ సింగ్ గారువిద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి తీసుకువచ్చారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి మరణం దేశానికి తీరని లోటు పూడ్చలేనిది.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటిస్తూ ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సంతాపాన్ని తెలియజేస్తున్న రాయపర్తి మండలం నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి సోమేశ్వర దేవస్థానం చైర్మన్ శ్రీకృష్ణమాచార్యు లవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి. రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, ప్రధాన కార్యదర్శి సోదుపు శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చరిత్ర తెలిస్తేనే చరిత్ర సృష్టించగలం

జనవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం

:భారతదేశంలో బహుజన వీరుల వీరోచిత వాస్తవ చరిత్ర తెలుసుకుంటేనే చరిత్ర సృష్టించవలమని వివిధ సంఘాల నాయకులు అన్నారు. బీమా కోరేగాం యుద్ధ వీరుల 207 వ విజయ దివస్ సందర్భంగా బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మదుపాక ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బీసీకె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, మ్యాకాల యాదగిరి, డాక్టర్ ఎల్లయ్య, బిఎస్పి పార్టీ నాయకులు గంధం శివ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ట్రైబల్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉదయ్ సింగ్ లు మాట్లాడారు. ఈ దేశ మూలవాసీ వీరుల నిజమైన చరిత్రను ఈ దేశ బ్రాహ్మణీయ పాలకులు కావాలనే తెలియకుండా చేశారని, అంటరానితనాన్ని అనుభవించిన, మానవ హక్కులు లేక, కనీసం మనుషులుగా కూడా చూడని పేశ్వా బ్రాహ్మణుల అనచివేతపై తిరుగుబాటు చేసిన మహారులు, చమర్లు 1818 లో పీశ్వా రాజ్యాన్ని ఓడించి బ్రిటిష్ వారికి అధికారం అప్పగించారని అన్నారు. శివాజీ మహారాజు మొదలుకొని అంబేద్కర్ వరకు శూద్ర నాయకుల చరిత్ర తెలుసుకొని, ఆ వీరుల స్ఫూర్తితో బహుజన హక్కులు సాధించుకోవాలని అన్నారు. క్రాంతి కుమార్, డాక్టర్ నవీన్, కందుల కొమురయ్య, బంగారు బాబు, స్విగారపు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు

జనవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం

:హన్మకొండ: ప్రమాద రహిత డ్రైవింగ్ లక్ష్యంగా ప్రతి డ్రైవర్ పనిచేయాలని వరంగల్ డిటీఓ జి వేణుగోపాల్ ఆర్టీసీ డ్రైవర్లకు పిలుపునిచ్చారు. హన్మకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో జాతీయ భద్రత మాసోత్సవ ప్రారంభ కార్యక్రమం జరిగింది. జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, సెల్ ఫోన్ మాట్లాడకుండా డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రతి డ్రైవర్ సరైన ఆహారాన్ని తీసుకుంటూ,తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. కొన్ని సమయాలలో ప్రమాదాలను నివారించడానికి చాకచక్యంగా డ్రైవింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలను నివారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎం వి ఐ లు రమేష్ రాథోడ్, కిషోర్, ఏ ఎం వీ ఐ లు శ్రావ్య, ఉదయ్, ఆర్టీసీ సూపర్వైజర్లు నజియా సుల్తానా, వి చంద్రశేఖర్, ఆర్టీసీ డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

# భక్తి పరవశమై నిష్టగా అయ్యప్పస్వాముల ఇరుముళ్ళు

## -శరణుఘోశులతో మారుమ్రోగిన శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం

గార్ల, జనవరి1 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీదర్మశాస్త్ర పీఠం అయ్యప్ప మాలధారణదారణ స్వాముల ఇరుముళ్ళ కార్యక్రమం భక్తిశ్రద్దలతో కనుల పండువగా నిర్వహించారు. బుధవారం స్థానిక శ్రీగోదాదేవి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీధర్మశాస్త్రపీఠం ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద తెల్లవారుజామునే స్వాములు అయ్యప్పకు నిష్టగా పూజలు నిర్వహించారు. అనంతరం కమలాపురం గురుస్వామి రాంబాబుస్వామి, శ్రీధర్మశాస్త్రపీఠం గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, ఆద్వర్యంలో స్థానిక గురుస్వాములతో కలిసి అయ్యప్ప మాలధారణ స్వాములకు, గురుస్వాములకు స్వామియే శరణమయ్యప్ప అంటు శరణుఘోశుల స్మరణాల నడుమ భక్తి పరవశంతో ఇరుముళ్ళ కార్యక్రమం భక్తిగా నిర్వహించారు. శ్రీధర్మశాస్త్రపీఠం ఆద్వర్యంలో అయ్యప్ప మాలధారణ ధరించిన 12మంది కన్నె స్వాములు, గురుస్వాములు, ఇతరస్వాములు మొత్తం 38మందిస్వాములు ఆలయంలో పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమ సమయాలలో,



మద్యాహ్నం బిక్షకు ముందు చన్నీటి స్నానాలు ఆచరించి, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలు పాటిస్తు నిష్టతో పూజలు నిర్వహించడం జరిగింది. చేసిన దీక్ష శబరమల అయ్యప్ప స్వామి దర్శించుకొని మొక్కులు సమర్పించుకొనుటకు సంబందిత ఇరుముళ్ళు వేసుకొని అయ్యప్ప సన్నిదానంలోని పంబానదిలో స్నానాలు ఆచరించి పదునెట్టాంబడి ఎక్కి మణికంఠను దర్శించుకొని ఇరుముడి సమర్పించుకోవడం జరుగుతుంది. ఇరుముడి ధరించిన గురుస్వాములు, అయ్యప్ప స్వాములను తమ బందువులు, భక్తులు దండలు వేసి మొక్కుకోవడం, స్వాముల, భక్తులు స్మరించిన అయ్యప్ప శరణాలతో లక్ష్మీనారాయణస్వామి ఆలయ ఆవరణమంతా మారుమ్రోగింది. స్వాములు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ప్రతియేటా లాగే 18వపడి వేసిన గురుస్వామి వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి సునిత దంపతులు స్వాములకు బిక్షప్రసాదం ఏర్పాటు చేశారు. స్వాములు ఇరుముళ్ళు ముగించుకుని శబరిమలైకి పయనమయి స్వామియే శరణమయ్యప్ప అంటు ఇరుముళ్ళు నెత్తినబూని నడకన నగరసంకీర్తన చేస్తు శివాలయంలో శివుడిని దర్శించుకొని బొడ్రాయితల్లిని దర్శించుకొని మెయిన్ బజార్, నెహ్రూసెంటర్ మీదుగా ఊరుచివరకు చేరుకొని దర్గావద్ద దర్శించుకుని టెంకాయలు కొట్టి శబరిమలై బయలుదేరారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడుస్వామి, తానం కొండల్‌రెడ్డిస్వామి, వీరబత్తిని రాముస్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రవీందర్‌స్వామి, బాణోత్‌రమేష్‌స్వామి, గద, కత్తి, గంట, కన్నె స్వాములు పసుపులేటి రమేష్‌స్వామి, గంగావత్ అరుణ్‌స్వామి, ధశరథ్‌స్వామి, బిక్షపతిస్వామి, మండాశ్రీనుస్వామి, పల్లానర్సయ్య స్వామి, మహేష్‌స్వామి, తాళ్ళపల్లి రోహిత్‌స్వామి, మల్లిఖార్జున్‌స్వామి, సాయికిరణ్‌స్వామి, అక్కిఉపేందర్‌స్వామి, అభిరాంస్వామి, భక్తులు జయశంకర్, సంతోష్, శ్రీకాంత్, మనోజ్‌కుమార్, ఉమేష్, బందువులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్షలో సకల శుభాలు

నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త



అయ్యప్పదీక్ష కఠోరమైందని,అయ్యప్ప దీక్షతో సకల శుభాలు కలుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని శ్రీరాజరాజేశ్వర ప్రసన్నాంజనేయ దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి దేవేంద్రశర్మ అన్నారు.ఆయన ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అయ్యప్ప దీక్షతో సకల శుభాలతోపాటు 18మెట్లకు పూజలు నిర్వహిస్తే దోషాలు తొలగుతాయన్నారు.అనంతరం అయ్యప్పలను శబరిమలై యాత్రకు సాగనంపారు.

## అన్నధాతకు అండగా ప్రధాని మోడీ

నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త



అన్నధాతలకు అండగా ప్రధానమంత్రి మోడీ నిలుస్తున్నారని,నూతన సంవత్సర కానుకగా పంట సహాయం పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల తెలంగాణ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందని బిజేపి రాష్ట్ర నాయకులు,ధార్మికసెల్ కన్వీనర్ అన్నావజ్జల సూర్యాప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపి కవిత జన్మధిన వేడుక

నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త



మహబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఎంపి,బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జన్మధిన వేడుకలు మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో బిఅర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి సంబురాలు నిర్వహించారు.అనంతరం బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మైదం దేవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలకూర్తి సత్తిరెడ్డి,రామన్నగూడెం మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, జయపురం మాజీ సర్పంచ్ మందుల యాకయ్య,బాసు తండ మాజీ సర్పంచ్ సురేష్,సలుగు వెంకటేశ్వర్లు,మండల యూత్ అద్యక్షులు రమేష్,సురేష్,తలారి గౌడ్,పటేల్ రామన్న,మంద వెంకన్న, రామకృష్ణ, వీరారెడ్డి,సతీష్,రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భూపాలపల్లి క్రైమ్, జనవరి 1, ప్రభాతవార్త :



భూపాలపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్లో మంగళవారం అర్ధరాత్రి గాజుల వెంకటయ్య అనే వ్యక్తిని బాంబుల గడ్డ కు చెందిన చంటి శ్రీకాంత్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం తో అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా బండి నడిపి ఒకరి మృతికి కారణమయ్యాడు.. భూపాలపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 31 12 2024 రోజున రాత్రి 7:30 గంటల సమయంలో గణేష్ చౌక్ నుండి శాంతినగర్కు కిరాణం షాపుకు వెళ్లి గాజుల వెంకటయ్య అనే వ్యక్తి తన ఇంటికి వెళ్తుండగా బాంబుల గడ్డ కు చెందిన చంటి శ్రీకాంత్ అనే వ్యక్తి తన టు వీలర్ వాహనము తో వెనుక నుండి ఢీకొట్టడంతో గాజుల వెంకటయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం వరంగల్ ఏంజెల్ తరలించగా మంగళవారం చికిత్స పొందుతూ సాయంత్రం చనిపోయాడని మృతిని భార్య గాజుల ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని భూపాలపల్లి సిఐ నరేష్ గౌడ్ తెలిపారు.

## జావీద్‌కు ఆర్థికసాయం అందించిన కేయూ కామర్స్‌అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :



కేయూలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకులు ఐకమత్యంతో "ఒకరికోసం అందరూ అందరి కోసం ఒకరు" అనే సంకల్పంతో ఇటీవలి కాలంలో నర్సంపేటలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకుడు ఎండి.జావీదు దురదృష్టవశాత్తు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. వైద్యఖర్చులు ఎక్కువైనందున వారి కుటుంబం ఇబ్బందిపడే పరిస్థితి ఎదురైంది. వారిని కాపాడుకునేందుకు కేయూలో కామర్స్ బోధిస్తున్న అధ్యాపకులు ఐకమత్యంగా ఏర్పడి రూ.35వేలు ఆర్థికసాయం వారి కుటుంబానికి బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ పెండ్యాల సురేష్, డాక్టర్ ఎన్.సంజీవ, నాగరాజు సహదేవ్, అశోక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపల్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు, విద్యార్థులకు సిబ్బందికి 2025 -26నూతన ఆంగ్లసంవత్సరాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన సంవత్సరకాలంగా కళాశాలలో విద్యా, సామాజిక ,ఆర్థిక, సంస్కృతిక, క్రీడ విభాగాలలో ఎంతో పురాభివృద్ధి సాధించామని నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించడానికి అందరి సహకారంతో ముందుకు పోనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రతిఒక్కరు అభివృద్ధి పథంలోనికి పయనించాలని ఆమెకోరారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసిన నాయకులు

నర్సింహులపేట,జనవరి 1, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ను ఉగ్గంపల్లిలోని ఆయన స్వగ్రామంలో బుధవారం మండల బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,నెలకూర్తి సత్తిరెడ్డి,రామన్నగూడెం మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య,జయపురం మాజీ సర్పంచ్ మందుల యాకయ్య,బాసు తండ మాజీ సర్పంచ్ సురేష్,సలుగు వెంకటేశ్వర్లు,మండల యూత్ అద్యక్షులు సురేష్,తలారి గౌడ్,పటేల్ రామన్న,మారపండు వీరన్న పాల్గొన్నారు.

**చిన్నగూడూరులో......:** డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్‌కు నూతన సంవత్సరం సంధర్భంగా వారి స్వగ్రామం ఉగ్గంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి జన్మదిన వేడుకలు

చిన్నగూడూరు,జనవరి 1,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ నేతలు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు మంగపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, గ్రామపార్టీ అద్యక్షుడు గండి ఉప్పలయ్య, మల్లయ్య, శ్రీరాములు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బాదావత్ సురేష్, శ్రీను, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## మతసామరస్యాన్ని చాటుకున్న షేక్ దాదా మియా

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారణ స్వాముల సామూహిక బిక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం మత సామరస్యాన్ని ముస్లీమ్ మైనార్టీ నాయకులు షేక్ దాదా మియా చాటుకున్నారు. స్వాముల సామూహిక భిక్షలో ఇస్తారులో అరటిపండ్లు పెట్టి భక్తిని చాటుకున్నారు. అనంతరం స్వాములతో కలిసి భిక్ష స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు షేక్ దాదా మీయాని అభినందించారు. గురుస్వాములు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎడిటర్ వేణుగోపాలపై దాడికి ఖండన

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త



వీక్షణం ఎడిటర్ పై మతోన్మాదుల దాడి పట్ల ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్ ఖండిస్తున్నట్లు బుధవారం ప్రకటనలో ఖండించారు. పీక కిరణ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో జీవించే హక్కు మాట్లాడే హక్కు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించుకునే హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. కొంతమంది ఉన్మాదులు భావాలను ఆలోచనలను ప్రకటించే స్వేచ్ఛ లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించే శక్తులను సంఘటితంగా ఎదుర్కొందాం అని తెలిపారు. మేధావులకు అండగా నిలుద్దాం అని, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ పై దాడిని ఖండించాలని పీక కిరణ్ తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కాటారం, జనవరి 1, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీలో కాలనీ వాసులు అందరూ ఒక చోట కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నట్లు కాలనీ వాసులు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు అందరూ కలసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు తెలియపరచుకున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలు, మహిళలు అందరూ కలిసి నృత్యాలు ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆత్మకూరి కుమార్, ఎడ్ల సతీష్, దుంపల వెంకటరాజం, పెనుగొండ బాపు, డాక్టర్ సుంకు రమేష్, మడక లచ్చిరెడ్డి, ఎండీ రజాక్, మెరుగు మహేందర్, రేపాల వేణుగోపాల్, కుమ్మరి అశోక్, మరుపాక రాజు, నవీన్, నందు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలి

### హమాలీల సంఘం అధ్యక్షుడు సురేష్

చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:

సివిల్ సప్లై హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల జీవోను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీల సంఘం అధ్యక్షుడు సరిగొ మ్ముల సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోడౌన్ ఎదుట హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 04. అక్టోబర్ 2024 జరిగిన సమావేశంలో సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల పెంచుతున్నట్లు జీవో ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి నేటికీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం , పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్ కు రూ 26 నుండి రూ 35లకు పెంచాలి. రూ 350 కిలోల బెల్స్ బండల్ కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతులకు రూ.200 లు పెంచాలని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచి చెల్లించాలని, ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బోనస్ రూ.6500 నుండి రూ.10 వేల లకు పెంచి చెల్లించాలని రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని, యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి రూ 2 వేలకు పెంచాలని గోడౌన్ లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను, నియమించుకునే అధికారం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం, ఎటిఆర్ ను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ హమాలి కార్మికులు ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసరపు సాంబయ్య, శీలపాక నాగరాజు, మొ లుగూరి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



కాటారం, జనవరి 1, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో బొడ్డు లక్ష్మి నారాయణ, డోంగగిరి బుచ్చయ్య మరియు బొమ్మన మొండక్కలు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. పరామర్శలో వారితో పాటు బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పంతకాని సడువలి, మందల లక్ష్మారెడ్డి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడువలి, శ్రీలక్మి చౌదరి, వంగల రాజేందర్ చారీ, జక్కు శ్రవణ్, జాడి శ్రీశైలం, చల్ల శేఖర్, కొండపర్తి రవి, గడ్డం చంద్రయ్య, పోడేటి లింగయ్య రామిల్ల రాజు, బొడ్డు సుధాకర్, రత్న రమేష్ రెడ్డి, నాగమణి, బోడ తిరుపతి, గడ్డం శ్రీనుతో పాటు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, జనవరి 1 ప్రభాతవార్త:



మండలంలోని నైన్ పాక శ్రీ సర్వతోభద్ర ఏకశిలా నా పాక ఆలయంలో ఈనెల 9 నుండి 11 వరకు వైకుంత ఏకాదశి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడడం జరుగుతుంద ని ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రాజయ్య తెలిపారు. ఈమెర కు బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ 9న గణపతి పూజ, 10 న ఉత్తర ద్వార దర్శనం 1.30 నిమిషాలకు స్వామివారి ఎదుర్కోలు, లక్ష్మీనారాయణ కళ్యాణం జరుగుతుందని , అనంతరం జాతర , అన్నదానం సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.11 న ఎడ్లబండ్ల తిరుగుట, ఉత్స వమూర్తుల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు , గ్రామస్తులు, చిలుకూరి రాజయ్య, తొట్ల ఎర్రయ్య, ముద్దంగుల ఐలయ్య, కాష్పాక కమల, నక్క భాస్కర్, చిలుకల రాజ కొమురయ్య, గుర్రం తిరుపతి, కంకణాల శంకర్, తొట్ల రాజయ్య, వావిలాల రాములు, జంగ రవి, కావటి, కొమరయ్య, లయోకుల రవి పాల్గొన్నారు.

## బత్తుల వెంకటేశ్వర్లకు ఘన సన్మానం

భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త



సింగరేణిలో రెస్క్యూ సర్వీస్ విభాగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ భాను ప్రసాద్, గని మేనేజర్ రాంబాబు ఘనంగా సన్మానించారు. భాను ప్రసాద్ మాట్లాడుతూ 25 సంవత్సరాలు రిస్కు సర్వీస్ లో పూర్తి చేసుకొని ధన్బాదులో డీజీఎంఎస్ చేతుల మీదుగా సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకోవడం మన మైన్కు గర్వకారణం అని అన్నారు వెంకటేశ్వర్లు చురుగ్గా పాల్గొంటూ గుర్తింపు పొందారని ఆయన సేవలు మన గనిలో కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, ఎస్ఓ ఉమామహేశ్వర్ అడిషనల్ మేనేజర్ శ్రీనాథ్, ఇంజనీర్ రాజు అండర్ మేనేజర్ రాజేశం, రాజేష్, మైనింగ్ స్టాఫ్ శివ, కెక్కెర్ల శ్రీనివాస్ ,అజయ్ ,గాలిబ్ ఖాన్, రవి ,అలీమ్, మల్లారెడ్డి ,రత్నం లక్ష్మీనారాయణ, ఐ ఎన్ టి యు సి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బి రాజయ్య ,బ్రాంచి సెక్రటరీ కుడుదుల శంకర్ ,మాతంగి రమేష్ ,శ్రీకాంత్, శివ, ఏఐటీయూసీ ఎల్ శంకర్ ఫీట్ సెక్రెటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ విజేందర్, జగత్రావు, కృష్ణ, టీబీజీకేఎస్ నాయకులు రామచందర్, రవీందర్, బిఎంఎస్ నాయకులు యూసుఫ్, నారాయణ తదితరులు పాల్గొని సిల్వర్ జూబ్లీ తీసుకున్న బత్తుల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు సిల్వర్ జూబ్లీ అవార్డుకు ప్రోత్సహించిన సింగరేణి సి అండ్ ఎండి బలరాం రెస్క్యూ జిఎం, భూపాలపల్లి జిఎంకు సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## గోపనపల్లిలో చీరల పంపిణి

పర్వతగిరి, జనవరి 1. ప్రభాతవార్త

మండలంలోని గోపనపల్లి గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఐపిసి మేనోర ప్రార్ధన మందిరంలో కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఫాస్టర్ ప్రభాకర్, ఫాస్టరమ్మ హైమావతి, సంఘ పెద్దలు జన్ను జక్కరియా, సరిత, లుధియా, గుండె సంతోష్, రేణుక, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యదర్శి“ని వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



ప్రభాతవార్త సుబేదారి:

ఆరోగ్యదర్శిని 10వ వార్షికోత్సవ సంచికను, నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ , వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యదర్శిని పక్షపత్రిక పదేళ్లుగా నిర్విరామంగా వెలువరించడం అభినందనీయమన్నారు. అలాగే ఉచిత హోమియో క్యాంపులు నిర్వర్తిస్తూ ప్రజలకు హోమియోపతి పై అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ఒకవైపు వైద్యం చేస్తూనే మరొకవైపు ఆరోగ్య దర్శిని పక్షపత్రికను 10 సంవత్సరాలుగా కొనసాగించడం హర్షనీయమన్నారు. సమాజానికి విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చే ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇటువంటి ఆరోగ్య సమాచార పత్రిక 10 సంవత్సరాలుగా డాక్టర్ శ్రీధర్ సంపాదకత్వంలో మన వరంగల్ నుంచి వెలువడుతుండడం అభినందనీయం అన్నారు. నూతన సంవత్సరము అందరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆనందంగా జీవించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచమంతా ఆరోగ్యం గురించి పరితపిస్తూ అనారోగ్యం గురించి కలత చెందుతుందన్నారు. నేడు వస్తున్న వ్యాధులకు రూ.వేల నుండి లక్షల రూపాయలు ఖర్చు అయినా కూడా కొన్ని సమస్యలు నయం కావడం లేదన్నారు . ఇప్పుడు ఇప్పుడే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం గురించి అన్వేషిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సరళ వైద్య విధానాలకు రోజురోజుకీ ఆధరణ పెరుగుతుంది అన్నారు. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ యొక్క ఆరోగ్య దర్శిని పక్షపత్రికను నడపడం జరుగుతుందన్నారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్నటువంటి పాఠకులకు, మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి విజయ్, దేవేందర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, పీ.విజయ్, రాజు ప్రసాద్ , రాజు, వెంకట్, రాజేందర్, సతీష్, సంతోష్, కోమాకుల మధు, కోచ్ కూరపాటి రమేష్, పెరుమాండ్ల వెంకట్, రాజు, కృష్ణ, రాజిరెడ్డి, మోహన్ రావు, బిక్షపతి, శశి, చంటి, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరన

జనవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం



:ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం హనుమకొండ శాఖలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్వకేట్ చంద్రారెడ్డి గారు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎన్ పి డి సి ఎల్ ఆఫీసర్ సత్యనారాయణ గారు, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరస్వామి గారు, రిటైర్డ్ ఏజీఎం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లక్ష్మణ్ గారు, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ నరేంద్ర గారు, మరియు హన్మకొండ శాఖ నిర్వాహకురాలు రాజయోగిని బ్రహ్మకుమారి విమల గారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజయోగిని బ్రహ్మకుమారి విమల గారు మాట్లాడుతూ మన ఆలోచనలు ఉన్నతంగా, మాటలను మధురంగా, కర్మలను శ్రేష్టంగా ఉంచుకున్నట్లు అయితే కొత్త సంవత్సరమే కాదు కొత్త యుగాన్ని స్వర్ణమయ యుగాన్ని తీసుకు రావచ్చని అన్నారు. మెడిటేషన్ చేయడం ద్వారా నిత్యజీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలను సునాయాసంగా పరిష్కరించుకొని ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని ఈ సందర్భంగా విమల గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆధ్యాత్మిక జిజ్ఞాసవులు పాల్గొన్నారు.

## పరిపాలన కానరాని పరకాల !అభివృద్ధి లేదు

(పరకాల ప్రభాతవార్త )



నియోజకవర్గ కేంద్రమైన పరకాలలో పరిపాలన కానరాదు. “యధా రాజా తధా ప్రజా “ అన్న చందంగా స్థానికులు పదకొండు సంవత్సరాలుగా భరిస్తూనే జీవిస్తున్నారు. ఏదో నామ్ కే వాస్తే అన్న రీతిగా సమస్యాత్మక ప్రాంతాలను సందర్శించి, ఆయా శాఖల అధికారులను ఆదేశించడం ఎమ్మెల్యే తీరు. ప్రారంభించిన పనులకు పైకం లేదు. అర్ధాంతరంగా పనులు నిలిచిపోవడం ఇక్కడ రివాజు. ఉద్యమాల గడ్డ అయినా పరకాలలో అభివృద్ధి పనులు అన్నింటికీ ఆటంకమే. అభివృద్ధి లేదు... సమస్యలు తీరేది లేదు. సెగ్మెంట్ కేంద్రమైన పరకాలలో రూ.36 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలోని చిరు వ్యాపారులను (డబ్బాలు పెట్టుకున్నవారిని ) తొలగించారు. వారి కోసం అప్పటి డీఎస్పీ కార్యాలయం, ప్రస్తుతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనుక వైపున షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇస్తామని భరోసా కల్పించారు. అందుకుగాను కే టి పి పి నుంచి నిధులు రాగా పురపాలక సంఘం రూ. కోటితో నిర్మాణం చేపట్టింది. కాగా ఆ కాంప్లెక్స్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఉపాధి కోల్పోయిన బాధితులు అధికారుల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం శూన్యం. ఉపాధి కోల్పోయిన ఆ నిర్వాసితులలో కొందరిని మృత్యువు కబలించగా, వారి సంతానం కుటుంబ భారాన్ని మోస్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న కూరగాయల మార్కెట్ ను ప్రజల అందుబాటులో ఉండేలా నిర్మించాలని తలచారు. నిరాదరణకు గురైన డాక్ బంగ్లా ( అతిథి గృహం గెస్ట్ హౌస్)ను మార్కెట్ కోసం ఎంపిక చేసి దానిని కూల్చివేశారు. అందులోని భారీ వృక్షాలను కోసి అమ్మేశారు. ఆ స్థలంలో మార్కెట్ నిర్మాణ పనులను రూ. 4.50 కోట్ల తో ప్రారంభించారు. అది ఈనాటికి పూర్తిగాకపోవడం గమనార్హం. అలాగే పరకాల సుందరీ కరణ పేర పట్టణ కేంద్రంలో నాలుగు ప్రధాన కూడళ్ళలో నాలుగు జంక్షన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో అంబేద్కర్ సెంటర్, రాజపేట వద్ద వెల్లంపల్లి జంక్షన్, డిపో దగ్గర మొగుళ్ళపల్లి క్రాస్ రోడ్ వద్ద, పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మాణ పనులు చేపట్టగా వాటిలో మూడు జంక్షన్ లు ఒక కొలిక్కి వచ్చాయి. అయితే పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ ఏర్పాటుకు అన్ని ఆటంకాలే ఎదురవుతున్నాయి. ఈ నాలుగు జంక్షన్ల ఏర్పాటు కోసం రూ. మూడు కోట్లు కేటాయించారు. అయినా పూర్తి లక్ష్యానికి చేరుకోలేదు. చలివాగు ఒడ్డున స్మశాన వాటిక ఏర్పాటుకు పూనుకున్నారు. రూ. కోటి నిధులు మంజూరు చేశారు. అంతేకాకుండా మృతులను స్మశాన వాటికకు చేర్చడానికి రథాన్ని సమకూర్చారు. అయినా పనులు మాత్రం పడకేశాయి. వంద పడకల ఆసుపత్రి అయితే... 3 జిల్లాలకు మెరుగైన వైద్యం..! పరకాల నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే మూడు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ప్రజలు ఆశపడుతున్నారు. రూ. 36 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న 30 పడకల ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం అందడం లేదు. ఒక పడక మీద ఇద్దరు చొప్పున వైద్య సేవలను అందిస్తున్నారు. మరికొందరిని అవుట్ పేషెంట్లుగా వైద్యం చేస్తున్నారు. అదే వంద పడకల ఆసుపత్రి ప్రారంభమైతే పరకాల చుట్టూ పక్కల ఉన్న మూడు జిల్లాలు హన్మకొండ, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుంది. కాగా 100 పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి సేవలందించాలని ఆ ప్రజలు కోరుతున్నారు. బాధ్యతలు నిర్వర్తించని అధికారులు.... వారి పనితీరు కానరాదు... పరకాల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు “ఉద్యోగం“ అనే దానిని గౌరవిస్తూ హాజరవుతున్నారనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని శాఖల్లో ఉద్యోగులు నామ్ కే వాస్తే అన్న తరహా వ్యవహరిస్తున్నారు. ఏ ప్రభుత్వ శాఖలో పని కావాలన్నా రోజుల తరబడి తిరగాల్సిందే. ఒక చిన్న పని కావాలన్నా నెల్లాల్లుగా వేచి ఉండాల్సిందే. ఏదైనా గొడవలు జరిగి సంబంధిత కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు పెట్టుకున్నా అందులోనూ పైరవీ కారులదే హవా ! ఇకపోతే ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా సామాన్యుడి పని కాదు. పలుకుబడి, రాజకీయ అండ ఉన్న వారికే సేవలు అందుతాయనే అపవాదు పరకాల ప్రభుత్వ శాఖలపై పడిందంటే వింతేమీ కాదు అని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వీధి కోక్క ఫిర్యాదుల బాక్సులను పెడితే ఆ నిర్లక్షియ అధికారుల తీరు వెలుగులోకి వస్తుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.




## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎం.ఎల్.ఏ. నాయిని

జనవరి 1, ప్రభాతవార్త బాలసముద్రం



;హన్మకొండ ప్రజాభవన్ లో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోన శ్రీకర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బంక చంద్ర శేఖర్, రాజేశ్వరి , ఇందిరా , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనంతోనే మానసిక ప్రశాంత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల జనవరి 1 (ప్రభాత వార్త )



దైవదర్శనంతోనే మనసు శుద్ధి చేయబడి మానసిక ప్రశాంతత లభిస్తుందని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు కార్యకర్తలకు, యువతీ, యువకులకు, ఉద్యోగులకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యల మధ్య యాంత్రిక జీవితం గడుపుతున్న సగటు మనిషి దైవదర్శనంతో ప్రశాంతత లభిస్తుందని ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన అలా మార్చుకోవాలని సూచించారు. నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అందరూ అడుగుపెట్టాలని అయన ఆకాంక్షించారు. ఆ భగవంతుడు ప్రజలను ఎల్లపుడు క్షేమంగా చూడాలని ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకున్నారు

## పెంచిన కూలీ అమలు చేయాలి

పరకాల జనవరి 1 (ప్రభాత వార్త )

సివిల్ సప్లయిస్ గోదాంలో పనిచేసే హమాలీలకు రెండేళ్లకోసారి కూలీలు పెంచాల్సిన రేట్లను అమలు చేయాలని హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ సందీప్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రేట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెను సందీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడదలా చేయకపోవడంతో అనేక బ్బసార్లు ధర్నాలు, ఆందోళనలు చేశామన్నారు. గతంలో కార్పొరేషన్ కమిషనర్ వద్ద రెండు దఫాలు చర్చలు జరిగాయన్నారు . హమాలీ కూలీ 26 ఉండగా 3 పెంచుతామని ఒప్పుకొన్నారని తెలిపారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందం మేరకు మూడు నెలలుగా ప్రతి క్వింటాల్‌కు 29 చెల్లించాలి. కానీ, ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతో ఆందోళనబాట పట్టాల్సి వస్తున్నదన్నారు . ఈ కార్యక్రమంలో గోదాం అధ్యక్షుడు గడ్డం సురేష్, మచ్చ శంకర్, కృష్ణ, మహేందర్, బొచ్చు కృష్ణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. .

# సత్ప్రవర్తనతో ఉంటే పేద ఖైదీలకు బెయిల్ ఇప్పించేందుకు కృషి

## - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త

వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో ఉంటే అలాంటి ఖైదీలు ఉంటే మానవతా ధృకృధంతో బెయిల్ ఇప్పించి కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా కృషి చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నూతన సం వత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌తో కలిసి హుజూర్‌నగర్ సబ్‌జైలును సందర్శించి అందులోని ఖైదీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొ ని అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో తప్పులు చేసి జైలు శిక్షతో కుటుంబాలకు దూరంగా ఉన్న ఖైదీలు మంచి మార్పు తెచ్చుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అడుగులు వేయాలని ఈ సందర్భంలో ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే వారికి అన్ని విధాలా సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఖైదీలకు నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. జైలులో ఏమైనా సమస్య లున్నాయా అని ఖైదీలను అడగగా వారు లేదని సమాధానం ఇచ్చారు. కార్య క్రమంలో భాగంగా ఆయన ఖైదీలకు వంట వండే వంటశాలను పరిశీలించి అందులో బియ్యం , పప్పు, నూనె వంటి వస్తువుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మంత్రివెంట ఆర్డీవో వి.శ్రీనివాసులు,అదనపు ఎస్పీ నాగేశ్వరరావు,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,జైలు సూపరింటెంట్ మంగ్తానాయక్,జైలు వార్డన్ సీతయ్య,సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప నామస్మరణతో శబరియాత్రకు బయలుదేరిన స్వాములు

నెక్కొండ, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేట రామాలయం దేవాలయంలో కేసముద్రం అయ్యప్ప టెంపుల్ గురుస్వామి, విష్ణు నారాయణ పొట్టి ఆధ్వర్యంలో అలంకానిపేట నుండి 30మంది అయ్యప్ప స్వాములకు ఇరుమడిదారణ



ధరించి శబరియాత్రకు సాగారు. గ్రామంలో అయ్యప్ప స్వాములు భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామి శరణు ఘోషల మధ్య శభరియాత్రకు ఎంతో ఆనందోత్సవాలతో శబరియాత్రకు సాగనంపారు. గ్రామంలో అయ్యప్పస్వాములకు దాదాపు 800మందికి మాజీ మార్క్‌ఫైడ్ డైరెక్టర్ సూరంరాజిరెడ్డి విమల కుటుంబ సభ్యులు మహాన్నదాన కార్యక్రమాన్ని వారి సొంత ఖర్చులతో నిర్వహించారు. అయ్యప్పస్వాములు ఎంతో భక్తి శ్రద్దలతో ఈ 41 రోజులు కటిక చలిని తట్టుకొని కఠోరమైన దీక్ష చేసి శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాములకు అలంకానిపేట గ్రామ ప్రజలు భక్తులు శరణు ఘోష స్మరించుకుంటూ ఆనందోత్సవాల మధ్య స్వాములు శబరి యాత్రకు సాగారు.

# కోడిపందెల స్థావరాలపై పోలీసుల దాడులు

ఖానాపురం, జనవరి 1, ప్రభాతవార్త

కోడిపందెల స్థావరాలపై పోలీసులు మెరుపుదాడులు చేశారు. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో కోడిపందెలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 58500 రూపాయలు, పది సెల్‌ఫోన్‌లు, మూడు కార్లు, మూడు బండ్లతో పాటు 9మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్.

మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త

మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నూతన సంవత్సరంలో రైతులు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని వారి యొక్క యోగ యోగక్షేమం తెలుసుకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పని చేయాలని ప్రముఖులు సూచించినట్లు మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు తెలిపారు




# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెరువు జనవరి 1 ప్రభాతవార్త

స్థానిక ఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న దక్షిణకాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమును బుధవారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఆలయ మర్యాదలతో ఘనమైన రీతిలో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌ను వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములు ఆలయ మర్యాదలతో వేదపఠనం నిర్వహించి ఆశీర్వదించి సత్కరించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహా శివరాత్రి తిరునాళ్ల జాతర బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 5 రోజుల మహా శివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు తిరునాళ్ల జాతర ఏర్పాట్ల గురించి అన్ని వివరములు తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ జ్యోతి,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,కార ్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, కాకునూరు భాస్కర్‌రెడ్డి,చాగంరెడ్డి గోవిందరెడ్డి,కొట్టె సైదేశ్వరరావు,ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు,కర్నాటి సత్యనారాయణరెడ్డి,సుంకర చందర్‌రావు,పసుపులేటి శంభయ్య,పందిరి నాగిరెడ్డి,ఉన్నూరు వెంకటేశ్వరరావు,కూన్‌రెడ్డి కొండాడ్డి,లంకె ల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు,ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,గ్రామపెద్దలు,పలుశాఖల ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# యువకుడు ఆత్మహత్య

రామన్నపేట, జనవరి ప్రభాతవార్త :

ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై రామన్నపేట పోలీసులు బుధవారం నాడు కేసు నమోదు చేశారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం (21) దుబ్బాక గ్రామంలోని బత్తుల రమేష్ కోళ్ల ఫారంలో గత 2సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. మంగళవారం డిసెంబర్ 31 రాత్రి కోళ్ల ఫారంలో ఫారం యాజమాని బత్తుల రమేష్, ఆయన తండ్రి బత్తుల భిక్షమయ్య, బండారి రాములుతో కలిసి రాత్రి దాదాపు 11.00 గంటలవరకు మద్యం సేవించారు. బండారి రాములును ఇంటిదెగ్గర దిగబెట్టడానికి బత్తుల రమేష్ బైక్ పై వెళ్లి తిరిగి కోళ్లఫారంలో తండ్రి భిక్షమయ్య, కొండగడప శివరాంతో కలిసి నిద్రించారు. తెల్లవారుజామున 4గంటలకు కోళ్లకు నీళ్ల పెట్టడానికి కొండగడప శివరాంను చూడగా కదపడలేదు. ఫోన్ చేసిన ఫోన్ తీయకవడంతో అటుఇటు వెతుకుతుండగా ఫారంలోని షెడ్డుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయి ఉండటంతో పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు. ఇదిలా ఉండగా శివరాం మృతికి కుటుంబ సభ్యులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ భువనగిరి చిట్యాల రహదారిపై ధర్నా నిర్వహించారు. స్థానిక ఎస్సై మల్లయ్య ధర్నా వద్దకు చేరుకొని నచ్చచెప్పడంతో ధర్నా విరమింపజేశారు.



# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్

భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణ కేంద్రంలోని జలీల్ పూర ఖదీమ్ జామియా ఇస్లామియ అరేబియా ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం పాఠశాల కు సంబందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి మైనారిటీ, ఇతర వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి, సెక్రటరీ ఎండి కాజాం అహ్మద్,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అడ్డగూడూరు. జనవరి 01 ప్రభాత వార్త:

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య బుధవారం బోడుప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాలికి వదిలేసిన తాడ్వాయి రోడ్డు పనులు

..ఇసుక లారీల వలన ప్రమాద కరంగరోడ్డు ..
ద్వంసమైన డివైడర్ కు మర మ్మత్తు లేవి? ..
కోట్లనిధలను ప్రభుత్వం వెచ్చించినా పడకేసిన పనులు ..
కాంట్రాక్టర్ నిర్లక్షం, అధికా రులు పట్టింపులేనట్లు వ్యవ హరం

**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి01)** ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు చేసెందుకు తాడ్వాయిలో 100 మీటర్లరోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులను రూ,6,,50 కోట్లను మంజూరిచేసింది. కానిరోడ్డుపనులు ఏడాదికిందట పూర్తయినాయి. కానిపనులునాణ్యతగా కాంట్రాక్టర్ చేయలేదు. ఇసుకలారీలు అధికలోడుతో వెల్లేది. ఈకారమంలో బస్టాండు నుంచి సెల్స్ డిపోదాక రోడ్డంతా పగిలి ఎడ్లబండ్ల గాడీలు పడినట్లుగ గాడీలుపడ్డాయి ప్రమాదకరంగా మారింది. చిన్న చిన్నవాహనాలు నడిస్తె అదుపుతప్పి బోల్తాపడుతున్నాయి. జిల్లాకలెక్టర్ గాని మంత్రిగాని ఈరోడ్డునుంచే వెల్లుతారు. కానిచూసి చూడనట్లుగ వెల్లుతుంటారు. ఇదిలా ఉండగా సెంట్రల్ లైటింగ్ కోస్ మని డీవైడర్ ను నిర్మించారు. దీనిపనులు కూడసక్రమంగా లేకపోవడంతో డీవైడర్ పనులు సైతంద్వంసం అయ్యాయి. ఈరోడ్డుప్రమాద కరంగామారితె పట్టింపే లేకుండా పోయిందంటున్నారు.రోడ్డుపనులకోసం కోట్లరూపాయలను మంజూరిచేసినా ప్రభుత్వం లక్షం మాత్రం నెరవరడంలేదు.నాలుగు సంవత్సరాలు కావస్తుంది. కాని రోడ్డుపనులను పట్టించుకున్న దాఖలాలు పాపాన పోలేదనె ఆరోపనలు వస్తున్నాయి. హైవేఅధికారులు రోడ్డువైపు కన్నెత్తిచూడక పోవడం ఎంతనిర్లక్షమో తెలుస్తుందంటున్నారు. రోడ్డుపనులు,



డీవైడర్ పనులు పూర్తయితె సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసేది. ఈపనులెఅసంపూర్తిగ గాలికివదిలేశారు. ప్రయణికులు ఇబ్బందులు పడుతున్నారు.ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మందలకెంద్రంలో పోర్ లైన్ రోడ్డు లేదు. లైట్లవెలుతురు కూడలేక పోవడంతొ ప్రయాణికులు చీకట్లో మగ్గుతున్నారు. ప్రయాణికులకు మెరుగైనరోడ్డు, లైట్లవెలుతురు కల్పించుటకు మంజూరుచేసిన,కోట్లనిధులు మూలుగుతున్నాయి. జిల్లాకలెక్టర్ గాని మంత్రి గాని ప్రత్యేక చర్యలుచేపడితేనె రోడ్డుపనులు పూర్తయెవిధంగ ఉన్నాయి.

## న్యూఇయర్ వేడుకలతొ మండల ప్రజలు

ఇండ్లముంగిళ్లలొ చిన్నారులు ముగ్గుల అలంకరణ
..పాతఏడాదికి విడ్కోలు, కొత్తసంవత్సరానికి ఆహ్వానం
..ఆలయల్లోపూజలు సంబరాల్లో చిన్నారులు

**తాడ్వాయి ప్రభాతవార్త జనవరి 01** ఏజెన్సీ గ్రామాలలో ఆనందోత్సవాల లో మండలప్రజలు మునికి తేలారు డిశంబర్ 31 ను ఘనంగాజరుపుకుని పాతఏడాదికి విడ్కోలు పలికారు. మరుసటిరోజైన జనవరి పస్టున నూతనశకానికి నాందిపలికారు. మండలంలోని కాటాపురం, బీరెల్లి, మేడారం, నార్లాపురం, లింగాల, క్లష్టర్లలొ చిన్నారులు దుకాణాలలో వివిద రకాల రంగులను తీసుకుని ఇండ్ల ముంగిల్లలొ విష్ యు హ్యాఫి న్యూఇయర్ 2025 అనిముగ్గులు వేశారు కాటాపురంలోని రామాలయవీదిలో, ఐలాపురం ప్రధిన రోడ్డులోని ఇండ్లముంగిల్లో చిన్నారులు, మహిళలు ముగ్గులువేసి అలంకరణచేశారు. కాటాపురంలో రామాలయం అయ్యగారు షన్ముకచారి మంత్రోశ్చరణతొ చిన్నారులు మొక్కులు సమర్పించారు పాతఏడాదికి విడ్కోలు



పలికాము,కొత్తసంవత్సరానికి నాంది పలుకుతున్నాము. అంతాశుభం కలుగాలని గుడిలొ మొక్కులు సమర్పించి, పూజలుచేశారు. మండలవ్యాప్తంగ బాగానే నిర్వహించారు ప్రశాంతవాతావరణంలొ కొత్తసంవత్సర వేడుకలు జరిగినందుకు పోలీసు అధికారులు చేపట్టిన భద్రతా చర్యలకు అన్నిగ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని పలుగ్రామాలలో యువకులు న్యూ ఇయర్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. డిశంబర్ 31 ని గతఏడాది చివరిరోజును సాదరంగా సాగనంపారు మద్యరాత్రి దాకసెలబ్రేట్ చేశారు పోలీసు అధికారుల ఆదేశాలమేరకు గ్రామంలోప్రజలకు అశాంతి కలుగకుండా వేడుకలను చేశారు. టపాసులను పేల్చిస్వీట్లు పంపిణిచేశారు.

# రబీ సాగుకు రామప్ప చెరువు నీరు విడుదల

సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని
ఐ బి డి ఈ పాడి రవీందర్ రెడ్డి

**ములుగు, జనవరి 1, ప్రభాతవార్త :** రామప్ప చెరువు ఆయకట్టు పంట పొలాలకు రవి పంట గాను నీటిపారుదల శాఖ అధికారులు బుధవారం సాగునీటిని విడుదల చేశారు. నీటిపారుదల శాఖ ములుగు డి ఈ పాడి రవీందర్ రెడ్డి ఏఈ జయంతిలు రైతులతో కలిసి టైగర్స్ లూస్ నుండి ఓగరు ఛానల్ కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డి ఈ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని స్వల్పకాలిక వంగడాలను సాగుచేసి నీటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమానికీ పాటుపడుతున్న అధికారులు రామప్ప సరస్సు ఆయకట్టు రైతుల సంక్షేమం కోసం అధికారుల ముందుచూపు రామప్ప సరస్సు ఆయకట్టు రైతుల సంక్షేమం కోసం నీటిపారుదల శాఖ అధికారులు కృషి చేస్తున్నారు ఇందుకు నిదర్శనమే ప్రతి ఏటా ఆలస్యంగా నీటిని రవి పంట కోసం విడుదల చేసే అధికారులు ఈసారి పది రోజులు ముందస్తుగా నీటిని విడుదల చేస్తున్నారు. ములుగు డియి రవీందర్ రెడ్డి



ఏఈ జయంతిలు కలిసి సమాలోచనలు చేసి రైతులు ప్రతి ఏటా దీర్ఘకాలిక వంగడాలను సాగు చేయడం వల్ల సాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని దీనితో కొంతమేర నష్టపోతున్నారనే కారణంతో ప్రతి ఏటా జనవరి 10 వ తారీఖున సాగునీటిని విడుదల చేసే అధికారులు ఈసారి ముందస్తుగా జనవరి 1న నీటిని విడుదల చేశారు. తైబందీ ప్రకారం సాగు చేసుకోవాలని రైతులకు వారు సూచించారు అయితే అధికారుల ముందు చూపుతో రైతులకు మేలు జరగనున్నట్లు తెలుస్తుంది.

## అదుపుతప్పి దాన్యం లారీ బోల్తా

సైడుబర్మ్కు బదులు మట్టి పోసిన వైనం
డ్రైవరుకు తప్పిన పెను ప్రమాదం
రోడ్లు బాగా లేకనె వాహనాలు బోల్తా

**తాడ్వాయిప్రభాతవార్త(జనవరి01)** పస్రానుంచి తాడ్వాయి మద్యలో హైవేరోడ్డుకు సైడుబర్మ పనులు సక్రమంగా చేయక పోవడంతో వాహనాలు బోల్తాపడుతు ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం ఏటూరునాగారం నుంచి పస్రావైపుకు వెల్లుతున్న దాన్యంలారీ గుండ్లవాగు ఇవతల మూలమలుపు వద్దబోల్తాపడింది. దాన్యంబస్తాలన్ని కిందపడ్డాయి. లారీడ్రైవర్ పెనుప్రమాదంనుంచి బయటపడ్డాడు. ఎదురుగా మరొక వాహనం వస్తుంది.దానినితప్పించబోయడు రోడ్డుపక్క కుపోవడంతో రోడ్డుకు సైడు బర్మ పనుల్లో మట్టిపోసి చదును చేయలేదు. ఈక్రమంలో దాన్యంలారీ బోల్తాపడింది. రోడ్డువెంబడి వెల్లెప్రయణికులు గమనించి తెలసిన వాల్లకు తెలిసినట్లు తెలసింది. మరొకలారీని తెచ్చికిందపడిన దాన్యం బస్తాలను, లారీని తీసుకెల్లినట్లు తెల్సింది. రోడ్డుకు గలమట్టిని ఇప్పటికైన అధికారులు చదును చేయించే పనులు చేపట్టేందుకు చర్యలుతీసుకోవాలని ప్రయణికులు కోరుతున్నారు. రోడ్డుపనుల పేరుతొ లక్షలాది రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారనె ,ఆరోపనలువస్తున్నాయి .దాన్యంలారీబోల్తాపడినట్లుగానె ప్రతీరోజు ఏదొకవాహనం బోల్తాపడటం ప్రమాదం చోటుచేసు కుంటున్నాయని ,అంటున్నారు.






## సివిల్ సప్లై హమాలీల సమ్మెకు మద్దతు తెలిపిన సీపీఐ నాయకులు

... ఎండి నాసర్ పాషా.




**ఏటూరునాగారం రూరల్, జనవరి 01(ప్రభాత వార్త).**మండలంలోని సివిల్ సప్లై హమాలీలు నిరవధిక సమ్మె నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన హామాలీల రేట్ల జీవో నూ వెంఠనే అమలు చేయాలని నీటి నుండి పెరిగిన బకాయిలను చెల్లించాలని గతంలో క్వింటకు 26 రూపాయలు ఉండగా ప్రభ్నుత్వ 3 రూపాయలను పెంచింది పెంచిన మూడు రూపాయలతో కలిపి 29 రూపాయలను వెంటనే చెల్లించాలని హమాలీ కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి ఏటూరునాగారం యం ఎల్ యస్ పాయింట్ లో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్యం నుండి వచ్చే బెన్ఫిట్స్ అన్ని అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండి నాసర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు వెల్దండి కొమరయ్య, వెల్దండి రమేష్, దానం బిక్షపతి, మాటేటి కుమార్, అక్కినపల్లి రవి, పాషాకంటి శ్రీధర్, బొద్దుల రాజు, గాడిచర్ల బాబు, పోస సురేష్, చిటమట శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ.

*ఏటూరునాగారం రూరల్, జనవరి 01(ప్రభాతవార్త).*



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఫోటో గ్రాఫర్స్ యూనియన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ జరిగిగింది. బుదవారం జరిగిన ఈ కార్యక్రమం మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు చిదురాల వాసుదేవ్ అద్యక్షతన నిర్వహించగా ముఖ్య అథిదిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ వర్కింగ్ అధ్యక్షులు గడదాసు సునిల్ కుమార్ హజరై మాట్లాడుతూ, మారుతున్న సమాజానికి అనుగుణంగా ఫోటో గ్రాఫీలో అత్యాధునిక టెక్నాలజీ వచ్చింది ఏజెన్సీ ప్రాంత ఫోటో గ్రాఫర్స్ టెక్నాలజీని నేర్చుకుని మన వృత్తిలో నైపుణ్యతను చాటాలన్నారు. మీ మీ ప్రాంతాలలో ఫోటో షాపింగ్ లు, వృత్తిలో మెలకువల అవగాహన కార్యక్రమాలకు మీత్రులు సహకరించాలని కోరారు. అనంతరం ఫోటో గ్రాఫర్ మిత్రులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి 2025 సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ మండల కార్యదర్శి లోటపెటల సర్వేశ్వరరావు, సిరిపురం చంద్రశేఖర్, గడదాసు వెంకటేశ్వర్లు, కూరపాటి వేణుగోపాల్, బోడ సారయ్య, యెగ్గడి రవి, బూక్య రవీంద్రనాథ్ ఠాగూర్, మడిదల సురేష్, శ్రీరాం రాజ్ కుమార్, బండి రమేష్, పెద్దబోయిన బాలకృష్ణ, కే వివేక్ లు పాల్గొన్నారు.

## లక్షడప్పులు - వేయిగొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలి

### - ఎంఎస్‌పీ రాష్ట్రనాయకులు కొయ్యడ మల్లేశ్

**రఘునాథపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త) :**
మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్, అనుబంధసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మహజన సోషలిస్ట్ పార్టీ మండలఅధ్యక్షులు సురేందర్ మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా మహజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడారు. మాదిగజాతి మాదిగ ఉపకులాలకు వర్గీకరణ ఫలాలు అందే ఉద్యమం కీలక



దశకు చేరుకుందని, సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చినా ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలుకు జాప్యం చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, అందులో భాగంగానే మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున లక్షడప్పుల, వేలగొంతుకల కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుండి ప్రతి ఇంటినుండి డప్పుల తోటి హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేయడానికి రావలసిందిగా పిలుపునిచ్చారు. ఫిబ్రవరి7వ తేదీలోపే వర్గీకరణ నామాలు జరిగితే విజయోత్సవ సంబరాలు జరుపుతామని లేనిపక్షంలో చావు డప్పు మోగిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మహజన సోషలిస్ట్‌పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొడితేటీకుమార్ మాదిగ, మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్‌మాదిగ, జనగామ జిల్లా నాయకులు దర్శనాల రవిమాదిగ ,మచ్చ అబ్బయ్యమాదిగ, మాదిగ విద్యార్థి విభాగం జిల్లాఅధ్యక్షులు గంధమాల ఉదయ్ కిరణ్‌మాదిగ, మహజన సోషలిస్ట్‌పార్టీ మండలనాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య మాదిగ, శాగ భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఅధికార ప్రతినిధి అరూరి దయాకర్ మాదిగ, మచ్చ లక్ష్మణ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ విలీనానికి సంపూర్ణ మద్దతు

### -ఎమ్మెల్యేతో తండావాసులు

**చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త**
గ్రామాన్ని తిరిగి అమీనాబాద్‌లో విలీనం చేసేందుకు తామంతా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పత్తినాయక్‌తండా వాసులు పేర్కొన్నారు. ఈ మేరకు తండావాసులు నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి విన్నవించుకొని పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక గ్రామంగా ఏర్పడిన అభివృద్ధే జరుగలేదన్నారు. చిన్న గ్రామ పంచాయతీల్లో అప్పులు మిగిలాయని రాజకీయ కక్షలు పెరిగాయన్నారు. ఉమ్మడి గ్రామంలో ఉంటేనే తమ తండాలో అభివృద్ధి జరిగిందన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ కుట్రలు లేవన్నారు. కేవలం అభివృద్ధిని కాంక్షించే అమీనాబాద్‌లో విలీనానికి తాము ముందుకు వచ్చామన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మరోసారి పునరాలోచన చేసి తండా విలీనానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దారావత్ రాములు, రఘు, రవి, బీమా, నరేష్, రమేష్, స్వామి, విజయ్, గణేష్, శంకర్, గోపిసింగ్ తదితరులు ఉన్నారు.



## రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడుపాలి

### - ఆర్టీసి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**నర్సంపేట, జనవరి 1, (ప్రభాతవార్త**
వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆర్టీసి నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. బుధవారం ఆర్టీసి నర్సంపేట డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



నర్సంపేట సబ్ ఇన్స్పెక్టర్ జి.అరుణ్, ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్, కండక్టర్, గ్యారేజ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా డ్రైవర్లు డ్యూటీ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం మంచిది కాదని రోడ్డు మీద చాలా వాహనాలు ఉంటాయి వాటిని గమనించుకుంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు. డీఎం మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నెల రోజుల పాటు జరిపి ఆర్టీసి సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూర్‌వైజర్లు, డీఎస్ నారాయణ, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు, డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులకు అండగా మెపా

**చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త**
ముదిరాజ్ కులస్తులకు ఎల్లప్పుడు మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) అండగా ఉంటుందని ఆ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మెపా సభ్యుడైన చిరుతం సంపత్ ఇటీవలే అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మెపా అసోసియేషన్ బుధవారం చెన్నారావుపేటకు చేరుకొని సంపత్ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మెపా ఆధ్వర్యంలో రూ.30300 అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెపా గతంలో సైతం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సభ్యులందరి సహకారం ప్రోత్సాహం ఎప్పటికి మరిచిపోలేమన్నారు. ముదిరాజ్ కులస్తులు ఐక్యతను



చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, స్థానిక నాయకులు జెట్టబోయిన వీరభద్రయ్య, వరంగంటి సంతోష్, పొన్నం రాజు, దండు చిరంజీవి, పిట్టల కుమారస్వామి, ఒరుగంటి తిరుపతి, హంస మహేందర్, హంస నరేష్, హంస భద్రయ్య, చింతకాయల నరేందర్, హంస రామకృష్ణ, అల్లాడి నారాయణ, తూటి శ్రీనివాస్, హంస విజయరామరాజు, చిన్న కుమారస్వామి, చిరుతం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**బచ్చన్నపేట, జనవరి 1 (ప్రభాతవార్త) :**
కాలచక్రంలో మరోఏడాది కనుమరుగైంది. గతయేడాది మిగిల్చిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. మంగళవారం సాయంత్రం నుంచే విందులు, సంబరాలు ప్రారంభమయ్యాయి. మద్యం, మాంసం, కేక్‌లు, కూల్ కేక్‌లు, రంగవల్లుల, కూల్‌డ్రింక్‌లు, రకరకాల రంగులు విక్రయాలు జోరుగా సాగాయి. ఆయా కూడళ్ళ దగ్గర, స్వీట్ హౌజ్, ఇతర దుకాణాల వద్దకేక్‌లు విక్రయించారు. నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ మంగళవారం రాత్రి 12గంటలకు సంబరాలు అంబరాన్నంటాయి. పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో భారీఎత్తున పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెండు మూడు రోజుల ముందు నుంచే డ్రంకెన్ డ్రైవ్‌తనిఖీలు ఏర్పాటు చేస్తామని పోలీస్‌శాఖ ప్రకటించింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భారీమొత్తంలో జరిమానా విధించేందుకు రంగం సిద్ధమైంది.

## ఇంద్ర నగర్ లో నూతన సంవత్సర వేడుకలు..

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**
మండలములోని వివిధ గ్రామాలతో పాటి ఇంద్రనగర్ లో గ్రామ



యువకులు గ్రామ ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈవేడుకలకు టీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్, హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు అజరోద్దీన్ సందెల సుదర్శన్ మధు నమిండ్ల ప్రవీణ్ గద్దల రాజు, బొంకూరి రణధీర్ తాడూరి కుమారస్వామి, కోరే రవి, రవికుమార్ చిరంజీవి,అంజనీ కుమార్, గ్రామస్తులు. పిల్లలు పాల్గొన్నారు..

## ఇల్లందలో నూతన సంవత్సర వేడుకలు

**వర్ధన్నపేట,(ప్రభాతవార్త వర్ధన్నపేట**
మండలం ఇల్లందలో సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు కేక్



కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పరస్పరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద కదారిగూడెం నల్లబెల్లి తండా పంచాయతీ కార్యదర్శులు రామారావు దేవేందర్ రాజు వివో ఏలు శోభ ఆకుల స్రవంతి పద్మావతి కత్తి స్రవంతి రమ్య రమ పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజల సుభిక్షమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

### -అభివృద్ధి సంక్షేమం కొత్త సంవత్సరంలో వేగవంతం

### -రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త
యావత్ తెలంగాణ సమాజం సుభిక్షంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిందే తడువుగా అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వ అడుగులు వేసి విజయవంతమైందని ఆయన కొనియాడారు. 2025 నూతన సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు పరిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు పాలనను అందించి కొత్త ఒరవడిని సృష్టించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అదే ఒరవడితో నూతన సంవత్సరంలోనూ సంక్షేమ అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి ప్రజల ఆకాంక్షలను అర్థం పట్టేలా నిర్ణయాలు ఉంటాయన్నారు. ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.



# గోవిందరాజస్వామి ఆలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడి మధ్యన ఉన్న గోవిందాద్రి కొండ పై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి ఆలయాన్ని వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన జన్మదినం సందర్భంగా గోవిందరాజుల గుట్ట పై శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో





గోపాల్ నవీన్ రాజ్ కు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో గోపాల నవీన్ రాజ్ ను గజమాలతో సత్కరించి భారీ కేక్ కటింగ్ చేశారు. తదనంతరం స్థానిక పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు టీ నరసింహస్వామి. వరయోగుల లక్ష్మణ స్వామి. వర యోగుల అరుణ్ కుమార్. వర యోగుల ప్రసాద్. వెంకటేశ్వర్లు. సంతోష్. మురళీకృష్ణ.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల ప్రకాష్. మాజీ కార్పొరేటర్ జారితి రమేష్. 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్. రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బాష్పాక సదానందం. జారితి శ్రీనివాస్. జారతి వెంకటేశ్వర్లు లతోపాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మాంగల్యా షాపింగ్ మాల్ అధినేత కాసం నమశివాయ**

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్ ;*

ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం వరంగల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాంగల్య షాపింగ్ మాల్ అధినేత కాసం నమశివాయ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, అధ్యక్షత వహించిన వారు మాట్లాడుతూ సంఘం స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు, కార్తీక మాస వన భోజనాలు, ఉత్తమ విద్యార్థులకు సిల్వర్ మెడల్ అవార్డుతో పాటు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఈ సంఘ సభ్యులందరి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే గోపాలస్వామి దేవస్థానం నందు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.. ఈ సందర్భంగా ప్రజలు 2024 సంవత్సరనికి వీడ్కోలు పలుకుతు 2025 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతు రాబోయే సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్య లతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి సత్యనారాయణ, బెజగం రజనీకాంత్, యెలగందుల రమేష్, కుంచం వీరభద్రరావు, మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ తోట నవీన్ తోపాటు సంఘ కార్యవర్గ సభ్యులు,పాల్గొన్నారు.



# అర్చకులు గుడ్ల శ్రీకాంత్ కు పదోన్నతి

*భీమదేవరపల్లి జనవరి 1 ప్రభాతవార్త:*

వీరభద్ర దేవాలయ అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న గుడ్ల శ్రీకాంత్ పదోన్నతి పొందారు. బుధవారం రోజున గత కొంతకాలంగా అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న గుడ్ల శ్రీకాంత్ కు దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల పత్రం ముఖ్య అర్చకులుగా పదోన్నతి పత్రం ఆలయ ఈవో కిషన్ రావు అందజేసి అభినందించారు. దేవాలయంలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ స్థానం తాళ్లపల్లి అనూష ఏజెన్సీ అవుట్ సోర్సింగ్ నియామకం జరిగిందని ఈవో



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు అర్చకులు రమేష్ సందీప్ వినయ్ శర్మ వీరభద్రయ్య శ్రావణ్ కుమార్ శరత్ చంద్ర శివకుమార్ సిబ్బంది రవీందర్ నారాయణరావు శ్రీధర్ బిక్షపతి రాజు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి నివాళులర్పించిన...

**పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రమేష్ చారి సతీమణి సౌజన్య మృతి చెందగా వారి కుటుంబానికి సంతాపన వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ వారి దాన సంస్కారాలకు 5000 రూపాయల అందించడమైనదని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ చారి యొక్క సతీమణి మరణించడం చాలా బాధాకరమైన విషయం వారి యొక్క కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్టుగా ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బోలే పోగు రమేష్ గొడిశాల అర్జున్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప వెంకటేష్ పాల్గొన్నారు

# దొమ్మాటి దుర్గా మల్లేష్ ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప పడి పూజ

**అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన జేపియన్ రోడ్డు**

**భక్తి పాటలు, భజనలతో పులకరించిన అయ్యప్ప భక్తులు**

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

వరంగల్ నగరం జేపియన్ రోడ్డు లో సుమారు 50 ఏళ్లుగా రుచికరమైన అల్పాహారము భోజనము ప్రజలకు అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర హోటల్ నందు యజమాని దొమ్మాటి దుర్గా మల్లేష్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరంగల్ జేపిఎన్ రోడ్డు లో భారీ సెట్టింగ్ల మధ్య అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు పూజలతో మహా పడిపూజ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణలో సుమా రు వెయ్యి మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అయ్య ప్పస్వాముల శరణు ఘోష, భజనలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. గురుస్వాములు శ్రీ పోలా ఉమామహేశ్వర్ గురుస్వామి, గందె నవీన్ తో పాటు పలువురు గురు స్వాముల తో పాటు దుర్గా మల్లేష్ సమక్షంలో మాలధారణ చేసిన అయ్యప్పలు అత్యంత నిష్ఠతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం అయ్యప్ప స్వాముల తోపాటు భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. ఈ మహా పడిపూజ మహోత్సవం విజయవంతానికి కృషి చేసి నగురుస్వాములు, అయ్యప్ప స్వాములకు, భక్తులకు దొమ్మాటి దుర్గా మల్లేష్ గౌడ్ దంపతుల తో పాటు కుమారుడు సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# వీరభద్రుని ఆలయ సందడి

*భీమదేవరపల్లి జనవరి 1 ప్రభాతవార్త:*

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని ఆలయంలో భక్తుల సందడితో



కిటకిటలాడింది. బుధవారం రోజున నూతన సంవత్సర కావడంతో రాష్ట్రంలో నలుమూలల హనుమకొండ వరంగల్ సిద్దిపేట్ జనగాం హైదరాబాద్ జిల్లాల లోని భక్తులు వీరభద్రుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఆలయంలో ఆలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యాలను ఇబ్బందులు కలగకుండా చూశారు. రమేష్, సందీప్ అర్చకులు భక్తులకు గణపతి పూజ నిర్వహించగా గర్భగుల్లో వినయ్ శర్మ అర్చకులు భక్తులకు ప్రత్యేక పూజలు అయిన వీరభద్రుని కిఅభిషేకం పూజ, భద్రకాళి అమ్మవారికి భక్తుల పూజలకు అర్చకులు వీరభద్రయ్య, నైవేద్య సేవలో ముఖ్య అర్చకులు రాంబాబు భక్తులకు అందుబాటులో ఉంది పూజలు నిర్వహించారు. భక్తులు తమ కోరికలు కొత్త సంవత్సరంలో నెరవేరాలని ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొని సంతోషంగా గడిపారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి...

**గుగులోత్ కమల భాయ్ స్టేట్ చైర్మన్.**

**మహిళా వింగ్ హ్యూమన్ రైట్స్...**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో... గుగులోత్ కమల భాయి మాట్లాడుతూ నల్గొండలో జరిగిన పోలీసు వ్యవస్థ పనితీరు అడ్డదారిలో పోతుందని సరైన చట్టాలు ఉన్నప్పటికీ చట్టాలను వ్యతిరేకిస్తూ మహిళలకు గౌరవం లేకుండా పోతుందని నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుగులోత్ కమల భాయ్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యంగం లో పొందు పర్చిన చట్టాలను పటిష్టంగా అమలు పరచవలసిన. ప్రజలను కంటికి కాపలా లాగా కాపాడవాలసిన అధికారులే ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని ఈ మధ్య కాలంలో నీచాతి నీచమైన పనులు చేస్తున్నారనీ సందర్భంగా అన్నారు ఈ లాంటి వారు సమాజలో, ప్రజలకు సేవ చేసే విధానాన్ని అవలంబించుకొని నీచమైన పనులకు ఒడి కడుతున్న పోలీసు వ్యవస్థపై ప్రజలు కన్నెర్ర చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు ప్రధానమైన వృత్తిలో ఉండి నీచమైన పనులు చేయడం చట్ట విరుద్ధమని ఈ సందర్భంగా అన్నారు దయచేసి పోలీస్ ఉన్నత ధికారులు ఇప్పటికి అయినా దుర్మార్గులను కని పెట్టి నిజ నిర్ధారణ చేసి వారిని చట్ట పరంగా కఠినంగా శిక్ష లు వేసి అమలు అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గుగులోతు కమల భాయ్ స్టేట్ చైర్మన్. మహిళా వింగ్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులతో పాటు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## - పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోగా మరోపక్క పోలీసులు పకడ్బందీగా డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణంలోని వార్డులలో నూతనసంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్‌చేసి ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియచేసుకున్నారు.



ఆయా మండలాలు గ్రామాల్లోని దేవాలయాలు భక్తుల సందడితో నెలకొన్నాయి. ఈసందర్భంగా ప్రజలు దేవాలయాలలో ప్రత్యేకపూజలు చేశారు. పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ



పరిసరాలు భక్తులసందడితో నెలకొంది. ఈసందర్భంగా ఆలయానికి వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై శ్రీసోమేశ్వర లక్ష్మీనంసింహస్వామి వారికి భక్తులు ప్రత్యేకంగా అభిషేకాలు చేయగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను తీర్థప్రసాదాలను అందచేశారు. కాగా, పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో భారీఎత్తున పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెండు మూడురోజుల ముందు నుంచే డ్రంకెన్ డ్రైవ్‌తనిఖీలు ఏర్పాటు చేస్తామని పోలీస్‌శాఖ ప్రకటించింది. జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం రాత్రి డీసీపీ రాజమహేంద్రనాయక్ పర్యవేక్షణలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో ఏసీపీ కె.పార్థసారథి, సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు పోలీసు సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

# సైకిల్‌పై సీఐ గ్రామస్తులకు అవగాహన

పాలకుర్తి, జనవరి 1 ప్రభాతవార్త :

పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి వినూత్న అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాలకుర్తి మండలంలోని సిరిసిన్నగూడెం, దర్దేపల్లి, పాలకుర్తిలో కొత్తసంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన సైకిల్‌యాత్ర చేపట్టారు. ఈసందర్భంగా కలిసిన గ్రామస్తులతో సీఐ మహేందర్‌రెడ్డి ముచ్చటించి నేరాలపై అవగాహన కల్పించారు. సమాజంలో పోలీసుల పాత్రను వివరించారు. పిల్లలకు నేరాలపై తల్లిదండ్రులు కూడా తరచూఅవగాహన కల్పించాలని, మంచి ప్రవర్తనను కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని కోరారు. నేరాల నియంత్రణలో సీసీకెమెరాల పాత్రకీలకమని, ప్రధాన మూలమలుపులు, గ్రామశివారులో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీఐ ఇలా సైకిల్‌పై వచ్చి స్వయంగా అవగాహన కల్పించడంతో గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు.



# పిచ్చుకలపై బ్రహ్మాస్త్రం తగదు

## - ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

## - టీయూటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్

జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త :

సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధికసమ్మెను విరమింపజేసేలా ప్రభుత్వం చొరవతీసుకోవాలని టియూటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ కోరారు. గత 23 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె



చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయబద్ధమైన సమ్మెకు బుధవారం సంఘీభావం ప్రకటించారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్షలో పనిచేస్తున్న దాదాపు 20వేలమంది బోధనా, బోధనేతర ఉద్యోగులను విద్యాశాఖలో వీలీనం చేసి, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గత 23రోజుల నుండి సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడాన్ని దురదృష్టకరమన్నారు. చాలీచాలని జీతాలతో, ఉద్యోగ భద్రతలేక సంవత్సరాల తరబడి వెట్టిచాకిరి చేస్తూ తమహక్కులకోసం నిరవధిక సమ్మెకు దిగిన ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టబత్తిని భాస్కర్, పి.ఆగయ్య, టి.లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

రఘునాథపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :

నూతనసంవత్సరాన్ని పురస్కరించుకొని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియంకావ్యను బుధవారం వారిస్వగృహంలో



మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరేవేసే విధంగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, తాటికొండ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌రావు

చిల్పూరు, జనవరి 1 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్బంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యలతో బుగులు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రతీఒక్కరికి ఉండలని తెలియచేశారు. కార్యక్రమంలో దేవాలయ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# సిద్దేశ్వరాలయంలో కాంగ్రెస్‌నాయకుల ప్రత్యేకపూజలు

బచ్చన్నపేట, జనవరి 1 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రలలో ఒక్కటైన కొడవటూరు సిద్దేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర పురస్కరించుకొని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్‌అధ్యక్షుడు ఎద్దు హరీష్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ నాయకులు నీల రమేష్, అఖిల్ మాల, కరుణాకర్‌రెడ్డి, నరేష్, చెవులరాజేష్, సమ్మేశ్వర్, మహేందర్ పాల్గొన్నారు.



# చర్చిలో కాంగ్రెస్‌నాయకుల ప్రత్యేక ప్రార్ధనలు..

బచ్చన్నపేట, జనవరి 1 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో కల్వరి చర్చి పాస్టర్ సత్యప్రభు



ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జరిగిన ప్రార్థనలలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నూకలబాల్‌రెడ్డి, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి, యూత్ అధ్యక్షుడు ఎద్దుహరీష్, యూత్ కాంగ్రెస్ జనగామ మండలఅధ్యక్షులు ప్రకాష్ యాదవ్ నాయకులు జిల్లా సందీప్, నీలరమేష్, అఖిల్‌మాల, రామదాస్, కరుణాకర్‌రెడ్డి, నరేష్, చెవులరాజేష్, సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## - మరొకరికి తీవ్రగాయాలు

జనగామ టౌన్,జనవరి 1 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోని వడ్లకొండ క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన నెలకొంది. మంగళవారం రాత్రి బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో నర్మెట మండలం కన్నెబోయిన గూడెంకు చెందిన అజయ్ అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు సాయికృష్ణ తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. చికిత్సనిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.

# బీరన్నస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో బీరన్నస్వామి దేవస్థానంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చైర్మన్ డ్యాక రవి ఆధ్వర్యంలో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. గురిజాల గ్రామకుల బాంధవులు గ్రామ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో సు:ఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బీరన్నస్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డ్యాక రవి, కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడు అన్న రాజమల్లు, డైరెక్టర్ అల్లి శ్రీను, కురుమ సంఘం ఉపాధ్యక్షుడు ఆరె సుధాకర్, మాజీ వార్డు సభ్యులు ముదురు కోమల, రమేష్, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు అల్లి రవి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ కొమ్మ రవి, మాజీ ఉపాధ్యక్షుడు డ్యాక కుమారస్వామి, ఉమ్మల్ల రాజు, అల్లి శివ, కొమురయ్య పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఐదో తరగతి





విద్యార్థులకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు కోసం గిరిజన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ప్రవేశ పరీక్ష హాజరు కావలసిందిగా విద్యార్థులను ప్రిన్సిపాల్ సంగీత సాగర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, కాస్మోటిక్ చార్జిలను అందజేస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత విద్యను అభ్యాసించాలని వారు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వల్లబ్‌నగర్ ఎస్సీకాలనీలో సెవంత్‌డే ఆడ్వెంటిస్ట్ సంఘం చర్చిలో క్రైస్తవ సోదరి, సోదరుల సమక్షంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, మైదం రాకేష్, ఆంగోతు బాలు, ఏదరబోయిన రాజేందర్, తాడబోయిన ప్రశాంత్, ముత్యాల రేవంత్, ఇస్లావత్ వీరన్న, తప్పెట్ల రాములు, ముచ్చకంటి మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన

చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పాటు చేయబోతున్న విద్యాలయాల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం స్థల పరిశీలన చేపట్టారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామాన్ని సందర్శి



ంచారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు కేంద్రీయ విద్యాలయం మంజూరికి చకచక అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో ఈ డబ్ల్యూఎస్ ఈఈ నరేందర్‌రెడ్డి, డీఈ రవీందర్‌తో కలిసి ఎమ్మెల్యే అమీనాబాద్ గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలం, భౌగోళిక వసతులు, పర్యావరణం వంటి పలు అంశాలపై చర్చించారు. అలాగే స్థానిక నాయకులు, రైతులు గ్రామస్తులతో మాట్లాడి తగు సమాచారాన్ని తీసుకున్నారు. త్వరలోనే ఈ స్కూల్స్ మంజూరి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందుకు కావాల్సిన మిగతా ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వీరివెంట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు రామానంద్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు ఉన్నారు.

# నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

పట్టణంలో సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో సవిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం కే.నర్సింగం అధ్యక్షతన సివిల్‌సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు





పంజాల రమేష్, బికేఎంయు జిల్లా కార్యదర్శి అక్కపల్లి రమేష్, బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు ఇల్లందుల సాంబయ్యలు పాల్గొని గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ గత అక్టోబర్ 4 2024న జేఏసీ ఆధ్వర్యంలో కమీషనర్ ముందు కార్మిక సంఘం నాయకులకు కూర్చొని చర్చలు జరపగా రేట్ల ఒప్పందం చేయడం జరిగింది. కానీ రేట్లు పెంచిన జీవోను విడుదల చేయాలని మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు జీవో విడుదల చేయకపోవడం హమాలీ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని డిసెంబర్ 12 2024 రోజున కమీషనర్ కలిసి మాట్లాడినప్పుడు పది రోజులలో జీవో ఇస్తామని మాట చెప్పగా డిసెంబర్ 31 వరకు జీవో ఇవ్వలేదు ఇవ్వని ఎడల నేటి నుంచి సమ్మె చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మహేందర్, ఎం.రవి, టి.కుమారస్వామి, టీ.వీరస్వామి, గొర్రె కుమారస్వామి, రాయరాకుల సతీష్, ఎం.మహేందర్, కే.మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన పడిపూజ

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించగా దాత రేవూరి ప్రకాష్‌రెడ్డి సునంద దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్శంగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి శరణుఘోష కీర్తనలతో అభిషేకాలు, చేయగా స్వామివారి ప్రసాదం మాలాదార స్వాములకు భక్తులకు, మహాన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, చకిలం కృష్ణమూర్తి, దోమకుంట్ల సదానందం, దుబ్బ రమేష్, ఇరుకుల వీరలింగం, భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్నా రమానాథం, దొడ్డ వేణు, మల్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# వాహనం బోల్తా ఒకరికి గాయాలు

చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనం బోల్తాపడి ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామ సమీపంలో బుదవారం నెలకొంది. నెక్కొండ మండలం తండాకు చెందిన జరుపుల జక్కయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనం మీదునుండి నర్సంపేటకు వెళుతున్నారన్నారు. ఈ క్రమంలో ఖాదర్‌పేట గ్రామ శివారులో ప్రమాదవశాత్తు అదుపు తప్పి కల్వార్టును డీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో అతని కాలు విరిగాయన్నారు. వెంటనే సమాచారం అందుకున్న చెన్నారావుపేట కేంద్రం 108 వాహనం ఘటన స్థలానికి చేరుకొని బాదితులను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించినట్లు వారు పేర్కొన్నారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త



మున్నూరు కాపు నూతన కమిటిని బుదవారం ఎన్నుకున్నారు. మండల మున్నూరుకాపు సంఘు: అధ్యక్షులుగా ఎలుగాల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మార్గం రాజ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా అరిగేలా మల్లయ్య, కార్యదర్శి అరిగెల రాజు, సంఘ సభ్యులు కూస సాయిలు, అరిగెల సోమయ్య, అరిగెల రాజ్‌కుమార్, కూస సాయిబాబు, అరిగెల ప్రవీణ్, ఎలుగాల మల్లయ్య, నరంశెట్టి రాజ్‌కుమార్, ఎట్ల కుమారస్వామి, కూస కుమారస్వామి, గజ్జి రాజు, సకినాల వేణు, కూస సంతోష్‌లను ఎన్నుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

దుగ్గొండి, జనవరి 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో డాక్టర్ లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, నాచినపల్లి, తొగర్రాయి గ్రామాల్లో బుదవారం ఇందిరమ్మ గృహాల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల సమాచారం కంప్యూటర్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ శత్రజ్ఞ, పంచాయతీ కార్యదర్శులు కొండా ముఖల్ రెడ్డి, ఆనంద్‌కుమార్, కవిత, రజిని, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా

## మాజీ శాసనసభ్యులు సండ్ర

## కొండబాల బాణోత్ చంద్రావతి

*ఖమ్మం జనవరి 1, ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను అట్ట హసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, ఉండబల్ల కోటేశ్వరరావు బానోతు చంద్రమతి తదితరులు మాట్లాడుతూ.. మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో ప్రజా పాలనపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో నూతన సంవత్సరంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా నాయకులు ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జిల్లా నాయకులు కట్టా అజయ్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, పెంట్యాల పుల్లయ్య, కను మూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాస రావు, భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, వాచపల్లి లక్ష్మారెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, రెడ్డం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, ఆసిఫ్ పాషా, నెమలికొండ వంశీ, రాజేష్, గొట్టముక్కల శ్రీను, పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు, సద్దాం షేక్, మద్దెల విజయ్, యూత్ నాయకులు బలుసు మురళీ కృష్ణ, షారుక్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట్లో వెల్లి విరిసిన నూతన సంవత్సరం వేడుక

## భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొందాం

## సమిష్టి కృషి వల్లే ప్రశాంత వాతావరణం

## ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ముందుకు సాగాలి

## జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

*క్రైమ్ ఖమ్మం జనవరి 1 ప్రభాత వార్త :*



జిల్లా వ్యాప్తంగా కొత్త ఉత్సాహంతో కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర్ణయాలు కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం మాట్లాడుతూ మాట్లాడుతూ ఇంటింటా ఆనందాలు ఆనందోత్సవాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని సూచించారు ఈ ఏడాది అంతా మంచి జరగాలని కొత్త ఆశలతో ముందడుగు వేయాలని శాంతి భద్రత ల నిర్వహణలో ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరు ఐకమత్యంగా అందుకు సాగాలని అభిప్రాయపడ్డారుఈ ఏడాది అంతా 12 నెలలు 52 వారాలు 365 రోజులు 87 60 గంటలు 52 600 నిమిషాలు 31 53 600 సెకండ్ల తో పాటు ప్రతి మానవుడు జీవితం హాయిగా ఉండాలని కోరుకుంటూ 20 25 సంవత్సరాన్ని స్వాగతించారు

# పోలీస్ కమిషనర్ ఆదేశాలు కదం తొక్కిన యంత్రాంగం

## ట్రాఫిక్ నియంత్రణలో శభాష్ శ్రీనివాసులు

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో కీలకం

## మద్యం మత్తులో వాహనాల నడిపి వారిపై కట్టడి

## ఊపిరి సలపని విధుల్లో ట్రాఫిక్ సిబ్బంది

*క్రైమ్ ఖమ్మం జనవరి 1 ప్రభాత వార్త :*



జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు ఖమ్మం నగర ట్రాఫిక్ పోలీస్ విధుల్లో కదం తొక్కారు వక్క వ్యూహం పగడ్బందీ ప్రణాళి కతో ముందస్తుగా రూపొందించిన వ్యూహం ప్రకారం రెండు రోజులుగా రాత్రింబవళ్లు విశ్రమించకుండా కృషి చేయడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కీలకంగా పని చేశారు నగర ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ బాణాల శ్రీనివాసులు చాకచక్యంతో తన పరిధిలోని అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి రోడ్డు ప్రమాదాల నివారణలో కట్టడి చేశారు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం మత్తులో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతే లక్ష్యంగా మద్యం తనిఖీల్లోపట్టుబడిన వారికి వారి కుటుంబాల మీద ఆధారపడి జీవిస్తున్న రోడ్డు ప్రమాద నివారణ లక్ష్యం పై అవగాహన కల్పించారు ఒకరి అజాగ్రత్త వల్ల ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతుందని కొన్నిసార్లు అవతలివారి నిర్లక్ష్యం వల్ల కళ్ళ ముందు ప్రాణాలు పోతున్న తీరును పసిగట్టి యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు ట్రాఫిక్ సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ నగరంలోని అన్ని డివిజన్లో కొత్త సంవత్సరంలో ఎక్కడ ఎలాంటి విషాద సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శభాష్ శ్రీనివాసులు అనే కోణంలో జిల్లా పోలీస్ కమిషనర్ నుండి మంచి ఫలితాలు పొందారనడంలో సందేహం లేదు కంటిమీద కునుకు లేకుండా నిద్రలేని రాత్రులు గడుపు తూ ప్రతి ఇంట్లో అర్ధరాత్రి నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటున్నప్పటికీ పోలీసులు మాత్రం రోడ్లమీదనే విధుల్లో నూతన సంవత్సర సంబరాలతో తమ బాధ్యతల్ని పూర్తి చేసుకొని నెమరు వేసుకున్నారు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ జిల్లెల్లమూడి మోహన్ బాబు , కొప్పుల సాంబశివరావు , ఎస్సైలు ప్రభాకర్ వెంకన్న రవి సాగర్ కానిస్టేబుల్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు ఉద్యోగ బాధ్యతలు కర్తవ్య నిర్వహణలో ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా వారి రక్షణ ధ్యేయంగా పనిచేసిన నగర ట్రాఫిక్ పోలీసులు కృషికి నిదర్శనం అని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు

# మంత్రి తుమ్మల కృషితో మండలం రూ 500 కోట్లతో అభివృద్ధి

*రఘునాథపాలెం జనవరి 1 ప్రభాత వార్త*



రాష్ట్రంలోనే రఘునాథపాలెం మండలాన్ని ముందంజలోఉంచేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు విశేష కృషి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ మానుకొండ రాధా కిషోర్ అన్నారు. బుధవారం నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు ఖమ్మం లోని తననివాసానికి మండల కాంగ్రెస్ నాయకులు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి కాంగ్రెస్ కుటుంబానికితాను అండగా ఉంటానని, ఎవరు ఆందోళన చెందకుండా కాంగ్రెస్పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు. ఖమ్మం నుండి గెలుపొందినతుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రిగా మనకి అందుబాటులోఉన్నారని అన్నారు.అభివృద్ధి పనులు చేసే వ్యక్తిగా రాష్ట్రంలోపేరుపొందిన ఏకై వ్యక్తి తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. మననియోజవర్గంలో ఒకే మండలం ఉందని, ఆ మండల అభివృద్ధికిఇప్పటికే కోట్లాది రూపాయలు వచ్చిన అన్నారు. మంత్రిగాబాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తిందని, దీనిలోభాగంగామెడికల్ కాలేజీ, లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామంలో మౌలికవసతులు కు సుమారు 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారనిఆయన గుర్తు చేశారు.మండలంలో తాగు, సాగునీటి కోసం రాష్ట్రప్రభుత్వాన్ని ఒప్పించి మంచుకొండ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ఏర్పాటు చేయుటకు సనహాలు చేస్తున్నారని అని అన్నారు. ఈపనుల ప్రారంభోత్సవానికి సంక్రాంతి తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి రావటం జరుగుతుందనిఅన్నారు. రైతులు వారి వారి పొలాల్లో పంటలు సాగు చేయుటకువీలుగా, డొంక రోడ్లును కూడా డాంబరు లేదా సిసి రోడ్లుఏర్పాటు చేయుటకు సనహాలు చేస్తున్నారని అని అన్నారు. ఈపనుల ప్రారంభోత్సవానికి సంక్రాంతి తర్వాత రాష్ట్ర ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి రావటం జరుగుతుందనిఅన్నారు. రైతులు వారి వారి పొలాల్లో పంటలు సాగు చేయుటకువీలుగా, డొంక రోడ్లును కూడా డాంబరు లేదా సిసి రోడ్లునిర్మించాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారనిఅన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న తుమ్మలనాగేశ్వరరావు కు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తఅండగా ఉండాలనిఅన్నారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలోకాంగ్రెస్ జెండా ఎగురవేందుకు అందరూ సిద్ధంగా ఉండాలనిఅన్నారు. గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సమస్యలుగుర్తించాలని అన్నారు. ఆ విషయాలను మంత్రి దృష్టి తీసుకెళ్లేవాటిని అందరం కలిసి పరిష్కరించుకుందామని అన్నారు.

# క్రీస్తు కృప క్యాలెండర్ ఆవిష్కరణ

*రఘునాథపాలెం డిసెంబర్ జనవరి 1 ప్రభాత వార్త*



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం నందు ఆరాధన కూడిక ను నిర్వహించారు . ఈ సందర్భంగా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు మాట్లాడుతూ దేవుని కృపను బట్టి 2024 ముగింపు నూతన సంవత్సరానికి అడిగి పెట్టిన ప్రతి ఒక్కరిని దేవుడు దీవించాలని , ప్రతి ఒక్కరూ మంచి మనసు కలిగి మంచి హృదయం కలిగి జీవించాలని ప్రార్థించారు . అనంతరం క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకురాలు మంద నిరీక్షణ అమ్మ ఆధ్వర్యంలో నిరుపేదలకు నూతన వస్త్రములు , దుప్పట్లు , కేక్ కట్ చేసి మిఠాయిలు పంచటం జరిగినది. దీనిలో భాగంగా నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు కృప ప్రార్థన సంఘ సభ్యులు ఇరుకు సుశేషం, మంద పాల్, సుధాకర్, ప్రభాకర్, సిలుముల విజయ్ కుమార్ , యాతాకుల కోటేశ్వరరావు , మందశాసయ్య అన్న పోగు నరేష్, వంటి, నందు, అరవిందు, భాను, నవదీప్, కుమార్ , హర్షిత్ , టి.లక్ష్మి , పూజ , శిరీష , ఎస్తేరియా , కీర్తన , వాణి , వసంత మరియు సంఘ పెద్దలు , యవనస్తులు , వృద్ధులు పాల్గొని ఆటపాటలతో నూతన సంవత్సరాన్ని విజయవంతంగా జరుపుకున్నారు .

# మంత్రి తుమ్మలను కలిసిన కార్పొరేటర్ రాపర్తి శరత్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 1, ప్రభాత వార్త :*

రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మం నగరంలోని 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఉండగా కార్పొరేటర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ పూనుకొల్లు నీరజను కూడా కార్పొరేటర్ శరత్ కలిసారు. పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**-డిటివో జైపాల్‌రెడ్డి**

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త:* జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని నెల 1 నుండి 31 వరకు నెల రోజులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డిటివో జైపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 8వరకు జిల్లాలో ఉన్న అన్ని బ్లాక్‌స్పాట్స్ గుంతలను గుర్తించడం, కూడలి రోడ్లను అభివృద్ధి పరుచడం, స్కూల్‌జోన్, పాఠశాలల చిహ్నాలు లేని వాటిని గుర్తించడం జరుగుతుందన్నారు. 9నుండి 15వరకు హెల్మెట్, సీట్‌బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, తనిఖీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 16నుండి




23వరకు పాఠశాలల్లో ట్రాఫిక్ అవగాహన సదస్సు, రోడ్డు భద్రతకు సంబందించి కరపత్రాలు, పుస్తకాలను పాఠశాలలు, కళాశాలల్లో పంపిణీ చేయడం, అవగాహన తరగులను నిర్వహించడం, క్విజ్ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 24నుండి 30వరకు బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారికి చట్టం అమలు గురించి తెలియజేయడం, రేడియం స్టిక్కర్‌లు లేని వాహనాలను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 31న ముగింపు సదస్సు నిర్వహించినున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామిని నెరవేర్చి మాకు న్యాయం చేయాలి

**-సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడు మహంకాళి వీరన్న**

*మహబూబాబాద్ టౌన్,జనవరి1,ప్రభాతవార్త:*



గత ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామిని నెరవేర్చి సమగ్ర శిక్ష కుటుంబాల్లో వెలుగులు నింపాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మెలో 24వ రోజు బుధవారం తమ పిల్లలతో ప్లకార్డులు ప్రదర్శించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చిలు విఫలమైనందున సమ్మెబాట పట్టామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులపై సానుకూలంగా నిర్ణయం తీసుకొని ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఖాధర్, 16కేజిబివిల ప్రత్యేక అధికారిణిలు, సరస్వతి, మున్ని, నీలిమ, సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభాకర్, గణేష్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త:*



స్వాతం త్ర్య సమరయెధుల వారసుల సంఘం రాష్ట్ర నాయకులు సింగు రమేష్ మాతృమూర్తి సింగు సత్తెమ్మ (95) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. తన భర్త స్వర్గీయ సింగు నర్సయ్య హైద్రాబాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆ రోజుల్లో నర్సయ్యకు ధర్మపత్నిగా సత్తెమ్మ కూడా వారికి చేదోడు వాదోడుగా ఉండి పనిచేశారు. నర్సయ్య తన స్వగ్రామం జయ్యారంలో సర్పంచ్‌గా విధులు నిర్వహించారు. సత్తెమ మరణంతో తెలంగాణ గాంధీ స్మారక నిధి, గాంధేయ నిర్మాణ సంస్థలు సంతాపాన్ని ప్రకటించారు. అదేవిధంగా టిజిఎస్‌నిధి అధ్యక్షులు జి.వి సుబ్బారావు, సెక్రటరీ కె.రంగారావులు వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. కాగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మున్సిపల్ ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్నలు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంరతం ఆమె కుమారుడు సింగు రమేష్, సింగు శ్రీనివాస్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి, సాదుల శ్రీనివాస్, సూర్నపు సోమయ్య, రవీందర్ గుప్తా, లింగారెడ్డి, మార్నేని రఘు, మున్సిపల్ ఉద్యోగులు కిషోర్, సుధాకర్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## మద్యం షాపులను రద్దు చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి1,ప్రభాతవార్త:*




మత్తు పదార్థాలు, మద్యం షాపులను రద్దు చేయాలని సిపిఎం వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సమ్మెట రాజమౌళితో కలసి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్‌లో ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతుందని దీంతో యువత రోజురోజుకు చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టాల్సిన సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యువత డిగ్రీలు, పిజిలు చదివి ఉద్యోగ అవకాశాలు లేక మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారన్నారు. గత ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే మత్తుపదార్థాలు, మద్యంపై ఉక్కుపాదం మోపుతామని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వం రాత్రి 10గంటల వరకు షాపులు నడిపిస్తే ఈ ప్రభుత్వంలో 12గంటల దాకా షాపుల్లో మద్యం అమ్ముతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని, బెల్టుషాపులను అరికట్టాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యాకయ్య, హేమనాయక్, భాగ్యమ్మ, శ్రీనివాస్, లాలయ్య, వెంకన్న, ఉపేంద్ర, వీరభద్రం, శ్రీనివాస్, దేవేందర్, యాకన్న, వెంకన్న, మల్లేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

*కురవి,జనవరి1,ప్రభాతవార్త:* మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన బోనాల కామలమ్మ ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించింది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం డిసెంబర్ 20న కట్టెల పొయ్యిమీద వేడినీల్లు కాగపెడుతుండగా ప్రమాదవశాత్తు ఆమె దుస్తులకు మంటలు అంటుకోవడంతో మాంటలు ఆర్పే క్రమంలో తన భర్త రవికి గాయాలు అయ్యాయి. దీంతో కమలమ్మను ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ డిసెంబర్ 31 మంగళవారం రోజు మరణించింది. మృతురాలి తమ్ముడు దాసరి మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిన్ననాగారంలో అయ్యప్పల నగరసంకీర్తన

*ఇనుగుర్తి,జనవరి 1, ప్రభాతవార్త* మండలంలోని చిన్ననాగారం గ్రామంలో అయ్యప్పనగర సంకీర్తన కలనుపండుగగా కొనసాగింది.ప్రతి సంవత్సరం అనవాయితీగా నూతన సంవత్సరం వేల గ్రామంలో ప్రతి ఇంటిముందు అందమైన రంగవల్లికలతో స్వామియే శరణం అయ్యప్ప నామ సంకీర్తనల మద్య ఊరేగింపుగా స్వామివారికి నీళ్ళారబోసి మహిళలు సాదరంగా అయ్యప్పస్వామికి స్వాగతం పలుకుతూ మనసార తమ బాదలు,కోర్కెలు స్వామివారికి విన్నవించుకుంటూ ఆహరిహార పుత్రుని చల్లని చూపులు మా కుటుంబంపై ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వాములు నాయిని వెంకన్న,గుండ్ల సుధాకర్,బొమ్మెర సంపత్,పొలోజు శ్రవణ్,బత్తిపట్ల కుమార్,నాయిని నరేష్,ఉడుత అనీల్,బానోతు నరేష్,నాయిని కుమార్,కవితలతోపాటు వివిద గ్రామాల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

*కురవి,జనవరి1,ప్రభాతవార్త:*



నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, మండల కార్యదర్శి నిమ్మశెట్టి మురళి, నాయకులు రమేష్, సిద్దు, మనీషా, అరుణ, సంజయ్, మమత, చిన్ను, నాగరాజు, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి కవిత జన్మదిన వేడుకలు

*బయ్యారం,జనవరి1,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారంలోని ఎస్సీకాలనీ, గంగ బజారు, ఉప్పలపాడు గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లలో పిల్లలకు కుర్చిలు, స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం బయ్యారం ప్రధాన రహదారి ప్రక్కన కేక్ కట్‌చేసి టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆంగోతు శ్రీకాంత్, సొసైటి వైస్‌ఛైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, వజ్ర భద్రయ్య, బానోత్ లక్ష్మణ్, బానోత్ మురళి, యాకయ్య, జగన్, శ్రీనివాస్, ఉదయ్, సంపత్, సుగుణ, టిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కురవిలో మాజీ ఎంపి జన్మదిన వేడుకలు

*కురవి,జనవరి1,ప్రభాతవార్త:*



బిఆర్‌ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్‌ఎస్ పార్టీ నేతలు బుధవారం స్థానిక భద్రకాళి సమ్మేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, చిన్నం భాస్కర్, సాంబశివరావు, ఇరుగు వెంకన్న, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పల ఇరుముడి

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త:* గత 45రోజులుగా అయ్యప్ప స్వాములు కఠోర దీక్ష చేపట్టి బుధవారం ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇరుముడి కార్యక్రమాన్ని స్థానిక అయ్యప్ప ఆలయంలో ప్రధాన తంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురుస్వామి రామసాయం జయపాల్‌రెడ్డి ఇతర స్వాములతో కలసి ఇరుముడి ధారణ నిర్వహించారు. అనంతరం శరణుఘోషతో శబరిమలై బయలుదేరారు.

# కూర్మావతారంలో ఆశీర్వదించిన భద్రాద్రి రామయ్య

**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు వరాహావతారంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు రెండవ శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్నీ కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు



కూర్మావతార విశిష్టతను వివరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. “దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-మంత్రముగ్ధులను చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు :** వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నిజామాబాద్‌కు చెందిన ఎస్.చిరంజీవాచార్యులు మిథిలాస్టేడియంలో శ్రీసీతారామ కళ్యాణం-హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు పాల్వంచకు చెందిన కే.భవితశ్రీ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. 5.30 గంటల నుంచి 6 గంటల వరకు పామర్రుకు చెందిన మార్తి లక్ష్మీశ్యామల కర్నాటక సంగీతం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన సీహెచ్. కొండలరావు బృందం అభినయ కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించారు. 7 గంటల వరకు భద్రాచలంకు చెందిన అల్లం రమాదేవిచే భక్తి సంగీతం, 7 గంటల నుంచి 7.30 గంటల వరకు ఖమ్మంకు చెందిన నాట్యభారతి ఇన్‌స్టిట్యూట్ నుంచి ఎమ్.అర్చన కూచిపూడి నృత్యం, 7.30 నుంచి 8 గంటల వరకు వైజాగ్ సిస్టర్స్ సాయి సంతోషి, సాయి ప్రశాంతిలు భక్తి సంగీతం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన వి.సాహితి అండ్ ఎస్.కీర్తిలచే నృత్యప్రదర్శన 8.30 నుంచి 9 గంటల వరకు చెన్నైకు చెందిన ఏ.నాగపద్మచే కర్ణాటక సంగీతం, 9 గంటల నుంచి 11 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎమ్.భవానదీప్తి, శ్రీదీప్తి నృత్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యప్రదర్శన కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.

**-నేడు వరాహావతారం :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు గురువారం శ్రీమహావిష్ణువు అవతారాలలో మూడవ అవతారమైన వరాహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రజా సృష్టి చేద్దామనుకున్న స్వాయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుంచి విముక్తులవుతారని వేదపండితుల ఉవాచ.

## జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**

**కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

ఖమ్మం జనవరి 1, ప్రభాత వార్త :



కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్క్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, పుల్లోజీ రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికె న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని టిఎన్జీవోస్ భవన్ భద్రాచలం నందు బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఉద్యోగస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు, ప్రజలకు, ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు ప్రభుత్వం, ఉద్యోగస్తులు సుఖశాంతులతో మెలిగి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, సాదిక్ పాషా, గాంధీ, రామకృష్ణ, అపర్ణ, అంజిబాబు, ప్రమోద్, విజయ్, కుమారి, రాజ్యలక్ష్మీ, అన్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్‌ల కొనుగోలుకై టెండర్లు ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు (75) కంప్యూటర్లను కొనుగోలు చేయుటకు స్వల్పకాలిక టెండర్లు కోరుచున్నట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల టెండర్దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందాలని ఆయన అన్నారు. ఇట్టి టెండర్ ఫారంలను ఈ నెల ఆరో తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని, ఈనెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు ఐటీడీఏ కార్యాలయం భద్రాచలంలో టెండర్ దారుల సమక్షంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలుపుతూ, పూర్తి వివరముల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9701315526, 9182861609కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## శ్రద్ధతో చదివితే భవిష్యత్ మీదే

**-ప్రభుత్వ ఉపాధ్యాయుడు సాంబమూర్తి**

చర్ల, జనవరి 01, ప్రభాతవార్త :

శ్రద్ధతో చదివితే భవిష్యత్ బాగుంటుందని సత్యనారాయణపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాముల సాంబమూర్తి అన్నారు. చర్లకు చెందిన దోమల లలిత జ్ఞాపకార్థం కుమారుడు రవికాంత్ వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు 50 కేజీల బియ్యం వితరణతో పాటు విద్యార్థులకు భోజన వసతి, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లలిత సోదరుడు, ఉపాధ్యాయులు సాంబమూర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. క్రమపద్ధతితో చదివి తల్లితండ్రుల కలలను సాకారం చేయాలని విజ్ఞప్తి చేసారు. మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉంటూ చదువుతో పాటు క్రమ శిక్షణకు మారుపేరుగా మారడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీరాముల రమేష్, వనవాసీ సహ ప్రాంత మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## నెహ్రూ కప్ లో సూపర్ స్ట్రైకర్స్, కొత్తపేట లెవెన్, వైఎంసీసీ జట్ల విజయం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ క్రికెట్ కప్ లో నాలుగవ రోజు పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టుపై కేఎన్ఆర్ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ జట్టులోని ఆర్యన్ 34 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని అందుకున్నాడు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో చర్ల బ్లూ స్టార్స్ జట్టుపై కొత్తపేట జట్టు విజయం సాధించింది. ఈ జట్టులోని దీపక్ మూడు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని దక్కించుకున్నాడు. ఈ అవార్డుని టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గోరి బాలకృష్ణ, ట్రెజరర్ పగిడి నరసింహారావు, కే.ఆంజనేయులు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడవ మ్యాచ్లో ఆర్ సి సి పాల్వంచ జట్టుపై వైఎంసిసి ఇల్లందు జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నాలుగు వికెట్లు తీసిన వైఎంసిసి ఇల్లందు జట్టు బౌలర్ కౌశిక్ ఎంపిక అయ్యాడు. ఈ అవార్డును బ్రిలియంట్ స్కూల్( సారపాక) విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.నాగేశ్వరరావు (బీఎన్ఆర్) అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ పాల్గొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 3 లక్షల రుణం పొందవచ్చును వారికి ఎలాంటి భూమి ఉండనవసరం లేదు

**జిల్లా పశువైద్యాధికారి బి కిరణ్**



కొత్తగూడ జనవరి1 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులు,గొర్రెలు,మేకలు, కోళ్లను పెంచి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు (కేసిసి) పథకం ద్వారా పశు సంపద కలిగిన ప్రతి రైతుకు రూ. 1.60 లక్షల వరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా బ్యాంకు నుండి రుణం పొందవచ్చని, వారికి ఎలాంటి భూమి ఉండనవసరము లేదు. వారు పాడి పశువులు గొర్రెలు మేకలు లేదా కోళ్ల పెంపకం దారులై ఉండవలెను. ఒకవేళ వారు వ్యవసాయ పంట రుణము తీసుకోదలిస్తే రూ. 3.00 లక్షల వరకు రుణము పొందవచ్చును.అందులో రూ. 1.60 లక్షల వరకు పాడు పశువులు లేదా కోళ్ల పెంపకానికి అప్పు తీసుకోవచ్చును. ఇట్టి డబ్బును పశువులు పెంపకము నకు ప్రతినిత్యం అయ్యే ఖర్చులకు అనగా వాటి మేపు మందులు ఇతర నిర్వహణ ఖర్చులకు మాత్రమే వాడవలెను. కొత్త పశువులు కొనుగోలుకు వీటిని మంజూరు చేయరు. దీనికి సాధారణంగా, 7.0 శాతం వడ్డీ ఉంటుంది. రైతులు వాడుకున్న మొత్తమును సక్రమంగా ఆలస్యంగా కాకుండా చెల్లిస్తే, ఇంకా వడ్డీ రాయితీ లభిస్తుంది. తీసుకొనిన మొత్తాన్ని బ్యాంకు వారు నిర్దేశించిన విధముగా తిరిగి చెల్లించవలసి ఉంటుంది. దీనికి సంబంధించిన దరఖాస్తు ఫారం పశువైద్యం దగ్గర అందుబాటులో ఉంటుందని మహబూబాబాద్ జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి. కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక పశు వైద్య కేంద్రము నందు పశు గణన మరియు (కేసిసి) కిసాన్ క్రెడిట్ కార్డు పై అధికారులకు సమీక్ష నిర్వహించారు,పశు గణన త్వరగా పూర్తి చేయాలని, రైతులు కిసాన్ క్రెడిట్ కార్డుకి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు,ఈ సమావేశంలో జిల్లా పశు గణన నోడల్ అధికారి శ్రావణ్, జిల్లా సూపరిండెంట్ కోటిరెడ్డి,మండల పరిషత్ అధికారులు శ్రీకాంత్, నరేష్ మరియు జుతి అరుణ్ కుమార్ మరియు పశు గణ ఎన్యూమరేటర్స్ అనూష, గోపాలమిత్ర చీనూరి వెంకటేశ్వర్లు,రాహుల్, కిషన్, శివ, హిందూ , రైతులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణతకై పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**కొత్తగూడ జనవరి 1 ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు జడ్.పి.హెచ్.ఎస్. పోగుల్లపల్లి లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు మరియు సాయంకాలం 4.15గం .నుండి 5.15 గం.వరకు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం పదవ తరగతి విద్యార్థుల అల్పాహారం కొరకు బోళ్ళ సునీల్ తండ్రి ఎల్లయ్య బిఎస్ఎఫ్ సోల్జర్ 20 రోజులకు సరిపడా అల్పాహారం ఇవ్వడ జరిగిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్. విష్ణువర్ధన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు 20 రోజులకు సరిపడా అల్పాహారం అందజేయడం చాలా సంతోషం కలిగించిందని తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు మరియు పాఠశాలకు విరాళాలను అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అల్పాహార దాత బోళ్ సునీల్ మాట్లాడుతూ ఈ పాఠశాల నాకు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పడం ద్వారా మాత్రమే నేను ఈరోజు దేశానికి సేవ చేసే ఉద్యోగంలో ఉన్నానని తెలియజేశారు. తనలాగే విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లూట్ల .భాస్కర్, ఎస్ .సుమన్, డి సుధాకర్, ఎం రాజ్ కుమార్ ,నరసయ్య, ఓ సాంబయ్య,ఎం. రాంబాబు , జుమ్మేలాల్, ఎం సూరయ్య, బి .శ్రీలత వి .మదన్మోహన్ వి.మాధవి మరియు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా న్యూఇయర్ వేడుకలు

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**



గడచిన సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నిర్వహించిన న్యూఇయర్ వేడుకలు మంగళవారం రాత్రి మండలంలో ప్రశాంతంగా జరిగాయి. అర్ధరాత్రి వరకు జబ్బుజబ్బుగా విందులు వినోదాల్లో గడిపిన బృందాలు కేరింతలతో నూతన సంవత్సరానికి (2025)కి స్వాగతం పలికారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో రంగురంగుల బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలా ఉండగా న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకొని ముందుగా చేసిన హెచ్చరికల ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటల నుండే పోలీసులు గూడూరు ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ముందు నుండే సూచించిన పోలీసులు వాహనదారులకు డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరిని డ్రంకెన్‌డ్రైవ్‌లో బుక్ చేసినట్లు తెలిసింది. ఒకటి రెండు స్వల్ప సంఘటనలు మినహా మండలంలో న్యూఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

## ముత్యాలమ్మగుడి రోడ్డు అభివృద్ధికి కృషి

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**



పట్టణ శివారులోని గొల్లగూడెం బీరన్న గుడికి వెళ్లే రహదారిని సిసి రోడ్డుగా అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ ఆ ప్రాంతవాసులకు హామీ ఇచ్చారు. ఇటీవల నెల రోజులుగా పట్టణంలో, శివారులోని పంట చేలల్లో కోతుల బెడద నివారణ కొరకు తన స్వంత డబ్బు వెచ్చించి కోతులు పట్టించి సుదూర అడవుల్లోకి వదిలి వస్తున్న క్రమంలో కొమ్మాలునాయక్‌ను అభినందిస్తూ గొల్లగూడెం వాసులు బుధవారం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మాలునాయక్ మాట్లాడుతూ కోతులను పట్టించే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తామని, పట్టణవాసులకు వాటి ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకుంటానని అన్నారు. అదేవిధంగా పట్టణ శివారులోని పాకాలవాగు నీటిని చంద్రుని చెరువులోకి మళ్లించాలని గొల్లగూడెం రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహకారంతో ఈ పనులు పూర్తి చేయిస్తానని అన్నారు. కొమ్మాలునాయక్‌ను సన్మానించిన వారిలో విశ్రాంత హెచ్ఎం చీర భిక్షపతి, కొమురయ్య, చేరాలు, మల్లయ్య, కుమార్, వెంకన్న, శ్రీనివాస్, మల్లయ్య, రాంచంద్రయ్య, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా న్యూఇయర్‌డే సందర్భంగా చంద్రుగూడెంలోని చర్చిల పాస్టర్ల ఆధ్వర్యంలో కొమ్మాలునాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీరం శ్రీపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి కవిత జన్మదిన వేడుక

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**



మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జన్మదిన వేడుకను బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు మాజీ వైస్ ఎంపిపి ఆరె వీరన్న, చీదురు వెంకన్న, యండి రహీం, సురేష్‌నాయక్, కటార్‌సింగ్, నాగరాజు, ఎల్లయ్య, వెంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

### కొత్తగూడ ట్రైబల్ బాలికల ప్రిన్సిపాల్ కల్పన

**కొత్తగూడ జనవరి 1ప్రభాతవార్త**



: గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 20252026 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం 6వ తరగతి నుండి 9వ తరగతి బ్యాక్ లాగ్ ల్లో నోటిఫికేషన్ విడుదలైనట్లు కొత్తగూడ గిరిజన బాలికల గురుకుల ప్రిన్సిపాల్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సంబంధిత వెబ్సైట్ ఆధారంగా ఆన్ లైన్ ద్వారా 2025 ఫిబ్రవరి 1 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బహుళ ఎంపికల ప్రశ్నలతో పరీక్ష ఆఫ్ లైన్ మోడల్ లో ఉంటుందన్నారు. 31 ఆగస్ట్ 2025 నాటికి అభ్యర్థుల వయసు 5వ తరగతికి 13 సంవత్సరాలు, 6వ తరగతికి 14 సంవత్సరాలు, 7వ తరగతికి 15 సంవత్సరాలు, 8వ తరగతికి 16 సంవత్సరాలు, 9వ తరగతికి 17 సంవత్సరాలు ఉండాలన్నారు. అవసరమైన సర్టిఫికెట్లు కులం ఆదాయం బోనఫైడ్ ఆధార్ ఫోటోలతో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని గిరిజన గురుకుల బాలికల గురుకుల ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు డీ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

### కిష్టాపురం మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు

**కొత్తగూడ జనవరి 1 ప్రభాతవార్త :**



ద్విచక్ర వాహనాలు డి ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని కృష్టాపురం మూలమలుపు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అటుగా వెళుతున్న ప్రయాణికుల సమాచారం మేర వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడ నుండి కార్లాయి లైవెళ్తున్న గుమ్మడి కిట్టు మరియు పిడబోయిన సందీప్ లకు తీవ్ర గాయాలు అటుగా వస్తున్న మూడు చక్రాల తండాకు చెందిన బానోతు సక్య కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి వేడుక

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

కేసముద్రంలోని శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పస్వాముల ఇరుమడి వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిదుర్గ కుటీరంకు చెందిన అయ్యప్ప దీక్షాస్వాములు ఇరుముడి ధరించగా ఆలయ ప్రధాన తంత్రి విష్ణు నారాయణపొట్టి చేతుల మీదుగా ఈ వేడుక నిర్వహించారు. ఇరుముడులు ధరించిన స్వాములు శబరిమల అయ్యప్పస్వామి సన్నిధికి స్వామి శరణు ఘోష మధ్య బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక గాయత్రి జ్యువలర్స్ యజమాని వేణుగోపాలచారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ప్రధానతంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ బాధ్యులు ఓలం చంద్రశేఖర్, పోలేపల్లి యాకుబ్‌రెడ్డి, బోగోజే నాగేశ్వరచారి, గురుస్వామి కొత్తపల్లి శేఖర్ పాల్గొన్నారు.



# వెలుగు వివోపై అవినీతి ఆరోపణలు

**-విచారణ చేపట్టి ఏమి తేల్చకుండా వెళ్లిపోయిన అధికారులు**

**-అయోమయంలో వెలుగు మహిళా పొదుపు సంఘాలు**

*బయ్యారం,జనవరి1,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలో ఇటీవల వివో ఆకుల వసంతపై అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. దీనిలో భాగంగా సంబందిత మహిళా సంఘాల సభ్యులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీనిలో భాగంగా అధికారులు విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచారణ అధికారిగా జయశ్రీ గ్రామంలోని మహిళా సంఘాలు, గ్రూపు లీడర్లను పిలిచి విచారణ చేపట్టగా వాటిలో స్త్రీ నిధి రుణాలు, వెలుగు రుణాలు అధికంగా వసూలు చేసినట్లు మహిళా సంఘాలు ఆరోపించాయి. శ్రీనిధి లోన్ల పేరిట, మహిళా సభ్యురాళ్ల ఇన్సూరెన్స్‌ల పేరుతో బ్యాంకులో ఇన్సూరెన్స్ కటింగ్ ఉన్నా వివో మాత్రం అధనంగా వసూలు చేసినంది, లోన్లు ఇప్పించినందుకు గనాఉ ఒక్కొక్కరి నుండి రూ.3350 నుండి 5వేల వరకు అధనంగా వసూలు చేసినట్లు ఆరోపించారు. శాంత గ్రూపు, బరిగెల మంగమ్మ గ్రూపు సభ్యులకు స్త్రీనిధి రూ.75వేలు, బ్యాంకు లింకేజి ద్వారా ఒక్కొక్కరికి రూ.లక్ష రుణిం ఇప్పించి అధనంగా ఒక్కొక్కరి నుండి రూ.1000 వసూలు చేసినట్లు సభ్యులు ఆరోపించారు. గ్రామంలో 10నుండి15గ్రూపులు వద్ద అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు వివోపై మహిళా సంఘాల సభ్యులు ఆరోపించారు. విచారణ చేస్తే విషయం బయటకు వస్తుందెమోనని అధికారుల నుండి ముందస్తు సమాచారంతో వివో వసంత బాధిత 11మంది సభ్యులకు ఫోన్‌పే ద్వారా తిరిగి చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వివో సిఐటియు కార్మిక సంఘం మండల అధ్యక్షురాలిగా, అదేవిధంగా వెలుగు వివో అధ్యక్షురాలిగా కొనసాగుతుందని సభ్యులు తెలిపారు. తమ పలుకుబడి, అండదండలతో నిరక్ష్యరాస్యులైన మహిళా సంఘాలను ఆసరా చేసుకొని తమ నుండి అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. కూలి,నాలి చెసుకుంటూ కూడబెట్టిన డబ్బును అధనపు చార్జీలతో 30నుండి 60నెలల పాటు ఒక్కొ సభ్యురాలి నుండి వసూలు చేసినట్లు ఆరోపించారు. ఎపిఎం నర్సింహారావు విధులు సక్రమంగా నిర్వహించకపోవంతో ఆ అధికారి కనుసన్నల్లో వివో తమను నిలువునా దోచుసుకుందని ఆరోపించారు.

**-విచారణ అధికారి అడిషనల్ డిఆర్‌డిఓ జయశ్రీ వివరణ:**

అధికారిణిని ఫోన్‌లో వివరణ కోరగా బాలాజిపేట పొదుపుసంఘాల ఆర్థిక లావాధేవిలలో వివో అధికంగా వసూలు చేసినట్లు మహిళా సంఘాల సభ్యులు తమకు తెలిపారని దీనిపై ఇప్పటి వరకు అధనంగా ఎన్ని గ్రూపుల నుండి డబ్బులు వసూలు చేశారో సంబంది వివరాలను జిల్లా డిఆర్‌డిఎ పిడి మధుసూదన్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## నేటి సాయంత్రం లోగా సర్వే పూర్తికావాలి

**-కలెక్టర్ సత్యశారదదేవి**

*చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయినందున నేటి సాయంత్రం లోగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. జిల్లా కలెక్టర్ మండలంలోని చెన్నారావుపేట ఉప్పరపల్లి, కోనాపురం, జీడిగడ్డతండా గ్రామాలను బుదవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై చేపట్టిన సర్వే ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన పత్రాలు, వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 79 శాతం సర్వే నమోదైందన్నారు. ఇంకా వెనుకబడిన గ్రామాల్లో సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందుకు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్వే పూర్తయ్యేంత వరకు ఎటు వెళ్లవద్దన్నారు. జడ్పి సీఈవో రాంరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి లో జోరుగా మైక్రో ఫైనాన్స్ దందాలు

**మహిళలే లక్ష్యంగా చెలరేగిపోతున్న మినీ ఫైనాన్స్‌లు**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొనసాగిన మైక్రో ఫైనాన్సు లు**

**ఆంధ్ర కేంద్రంగా జిల్లాలో మైక్రో ఫైనాన్స్ వ్యాపార కేంద్రాలు**

*భూపాలపల్లి రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాల మహిళలను గ్రూపులుగా చేసుకొని మైక్రో ఫైనాన్స్ దందాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణలో విచ్చలవిడిగా మైక్రో ఫైనాన్స్ దందాలు కొనసాగడంతో అప్పటి ప్రభుత్వాలు మైక్రో ఫైనాన్స్ లకు చెక్ పెట్టారు.మళ్లీ వారి వ్యాపారాలు మొదట పల్లెటూర్లలో ప్రారంభించి జిల్లా కేంద్రాల వరకు వారి వ్యాపారాలు తెల్లవారుజామున కొనసాగిస్తున్నారు పలు బ్యాంకుల పేరిట ప్రవేట్ వ్యక్తులను ఉద్యోగస్తులుగా ఏర్పరచుకొని గ్రామాలలో మహిళలను పదిమంది నుండి 20 మంది సభ్యులుగా చేర్చుకొని వారి దందాలను కొనసాగిస్తున్నారు.. పేదింటి ప్రజలే లక్ష్యంగా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వారి వ్యాపారాలను విస్తరిస్తున్నారు.. మొదట గ్రూపులకు చిన్న మొత్తంలో నగదు రూపంలో ఇస్తూ వారం వారం మరియు నెలనెల కిస్తీల రూపంలో అధిక వడ్డీలు వసూలు చేస్తూ గ్రామాలలో వారి గ్రూపు సభ్యులకు ఏ ఒక్క మహిళ వారికి విధించిన టైం కు కిస్తీ కట్టనిచో గ్రూపు మహిళా సభ్యుల ముందు వారిని కించపరుస్తూ అసభ్యకరంగా మాటలు వదులుతూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని కొంతమంది మహిళల ద్వారా తెలిసింది.. ఇటీవలే కమలాపూర్ గ్రామంలో ఓ కుటుంబం మైక్రో ఫైనాన్స్ లో వ్యవసాయం కోసం అప్పు తీసుకొని వారి వేధింపులతో క్రిమిసంహారక మందు త్రాయి చికిత్స మద్దతు భార్య భర్తలు ఇద్దరు చనిపోయారు. వారికి ఇద్దరు పిల్లలు ఉండగా వారు అనాధలయ్యారు.. ఇలాంటి ఆత్మహత్యలు పెరగకముందే సంబంధిత శాఖల అధికారులు కండ్లు తెరిచి మైక్రో ఫైనాన్స్ లను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇనుగుర్తిని రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తా : రాజ్యసభ ఎంపి రవిచంద్ర

**గాయిత్రి గ్రూఫ్ ఆఫ్ కంపెనీ రూ.1కోటి విరాళం**

*ఇనుగుర్తి,జనవరి 1, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర తనకు చిన్నతనంలో విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలను సందర్శించి పరిశీలించి, గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇక్కడే పుట్టి ఈ గ్రామంలో చదువుకున్న పాఠశాలను చూడటానికి వచ్చానని తెలంగాణలో రోల్‌మోడల్‌గా సిరిసిల్ల,నిజమాబాద్‌లో గణేష్ గుప్తా అభివృద్ధి చేసిన విదంగా మొత్తం నూతన భవనాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా సంబధితశాఖ అధికారులను పంపించి దాదాపు రూ.6కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారని తెలిపారు. మాతల్లితండ్రులైన వద్దిరాజు నారాయణ నర్సమ్మలకు గుర్తుగా అభివృద్ధి చేస్తామని,మా గాయిత్రి గ్రూఫ్ అఫ్ కంపెని నుండి తక్షణమే రూ.1కోట రూపాయలు ఈ పాఠశాల కోసం కేటాయిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల అభివృద్ధిలో బాగంగా అవసరమైతే ఇంటర్ వరకు అఫ్‌గ్రేడ్ చేసి మంచి గార్డెనింగ్ ఏర్పాటు చేస్తామని 2025లోనే నూతన భవనాలు పూర్తి చేస్తామని తెలిపారు. జాతీయస్థాయికి క్రీడాకారులను అందించిన క్రీడా గురువులు కందునూరి కొమురయ్య,సట్ల బిక్షంలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేశారని,ఈ క్రీడా మైదానంను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కన్నా వెంకటనారయణను దేశానికి అందించిన గ్రామం ఇనుగుర్తి అని కొనియాడారు.మండలానికి సహకరించిన 6గ్రామాల అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. అంతకు ముందు జేఈఈ,నీట్ పరీక్షలకు సిద్దమౌతున్న నిరుపేద విద్యార్థులకు వెంకటానారాయణ మోమోరియల్ పార్కులో తండ్రి జ్ఞాపకార్థం కుమారులు వద్దిరాజు కిషన్, దేవెందర్, రవిచంద్ర, మోహన్,పెద్ద వెంకటేశ్వర్లు,చిన్న వెంకటేశ్వర్లు విద్యార్థులకు పుస్తకాలను అందచేసి ఆశీర్వధించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,దార్ల రాంమూర్తి,బేతుమల్ల చంద్రయ్య,పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య,మలిశెట్టి రవి,బైరు బాలయ్య వివిద గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి

**-కలెక్టర్ సత్యశారద**

*నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరితగతిన పూర్తి జిల్లా జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. బుదవారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల సర్వే సందర్భంగా యాప్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. యాప్‌లో ఉన్న అంశాల ప్రకారం సర్వేను పూర్తి చేసుకున్నారా లేదా అని పరిశీలించారు. ఇప్పటి వరకు జిల్లాలో 79 శాతం సర్వే పూర్తయిందని మరో రెండు రోజుల్లో సర్వేను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామాలలో సిబ్బందిని పక్క గ్రామాలకు పంపించి సర్వేను వేగవంతం చేయించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు జడ్పిసీఈవో రాంరెడ్డి, స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌డివిజన్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన చేతన్ నితిన్ ఐపీఎస్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ సబ్‌డివిజన్ ఏసీపీగా ఐపీఎస్ అధికారి పండరి చేతన్ నితిన్ బాధ్యతలు చేపట్టారు. జనగామ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా పండరి చేతన్‌నితిన్ ఇటీవల నియమితులు కాగా, బుధవారం జనగామ ఏసీపీ కె.పార్థసారథి నుండి బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్రలోని సంగమేశ్వర్ జిల్లాకు చెందిన చేతన్ నితిన్ యూపీఎస్సీ ఐపీఎస్ 2022 ఫలితాల్లో 416వ ర్యాంకు సాధించి ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యారు. ఇటీవల కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి పదిమంది ఐపీఎస్ అధికారులను కేటాయించగా అందులో ఒకరైనా చేతన్ నితిన్ బుధవారం జనగామ సబ్‌డివిజన్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జనగామ ఏసీపీ కె.పార్థసారథి, జనగామ ఎస్‌హెచ్ఓ పి.దామోదర్‌రెడ్డి, నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.